కలవర పెడుతున్న "వరుస అగ్ని ప్రమాదాలు"

హైదరాబాద్, జనవరి 17,ప్రభతవార్త: హైదరాబాద్ జంట నగరాల్లో అగ్ని ప్రమాదాలు కలవర పెడుతున్నాయి. ఒకదాని వెంట మరొకటి చోటుచేసుకుంటున్న విషాదాల్లో పెద్ద ఎత్తున ఆస్తి, ప్రాణ నష్టాలు ఆందోళన కలిగిస్తున్నాయి. షార్ట్ సర్క్యూట్, గ్యాస్ లీకేజీ, మండే స్వభావం గల పదార్థాలు, బాణా సంచా ఇలా కారణాలు ఏవైనా గానీ భారీ అగ్నికీలలు భయపెడుతున్నాయి. ముఖ్యంగా బహుళ అంతస్తుల బిల్డింగ్‌లు, వాణిజ్య సముదాయాల్లో జరుగుతున్న ప్రమాదాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. రెండేళ్ల క్రితం బజార్‌ఘాట్ అపార్ట్‌మెంట్, స్వప్నలోక్ కాంప్లెక్స్, బోయిగూడ ప్రమాదాలు నగర చరిత్రలో చీకటి అధ్యాయాన్ని మిగిల్చాయి. 2022 సెప్టెంబర్ 12 రూబీ లగ్జరీ ప్రైడ్ హోటల్ జరిగిన ప్రమాదంలో 8మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. 2023 జనవరి 19న దక్కన్ మాల్‌లో జరిగిన ప్రమాదంలో ముగ్గురు సజీవదహనం అయ్యారు. 2023 మార్చి 216న స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో జరిగిన ప్రమాదం ఆరుగురిని బలితీసుకుంది. అయినప్పటికీ వాణిజ్య భవనాల్లో అగ్నిమాపక ఏర్పాట్లు సరిగా లేకపోవడం, షార్ట్ సర్క్యూట్‌లు, రసాయనాలు, ఫైబర్ వంటి వస్తువులను నిల్వ చేయడం, పై అంతస్థుల్లో భారీ పరిమాణంలో వంటలు, సిలిండర్ పేలుళ్లు వంటివి ప్రమాదాలకు ఎక్కువగా కారణం అవుతున్నాయి. ఇందుకు భవన యజమానుల నిర్లక్ష్యం కూడా ప్రమాదాలకు దారి తీస్తున్నాయి.

షేక్‌పేట్‌లో అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

అధికారుల కఠిన చర్యలు తీసుకో లేనందునే..

ఇటీవల జరుగుతున్న భారీ అగ్నిప్రమాదాలు నగర వాసులను ఉలిక్కిపడేలా చేస్తున్నాయి. ఆస్తి నష్టానికి తోడు అమాయకుల ప్రాణాలు మంటల్లో కలుస్తున్నాయి. అయినా ఆదిశగా అప్రమత్త చర్యలు మాత్రం తీసుకుంటున్నట్లుగా కనిపించటం లేదు. ప్రమాదం జరిగినప్పుడు మంటలను అదుపుచేసేందుకు సహాయక సిబ్బంది తీవ్రంగా కష్టపడాల్సి వస్తోంది. నిబంధనలు ఉల్లంఘించి ప్రమాదకర పరిస్థితుల్లో వ్యాపారాలు సాగుతున్నా.. కఠినంగా వ్యవహరించటంలో మాత్రం అధికార యంత్రాంగం విఫలమవుతోంది. అనుమతి లేని అంతస్తులు, గృహ అవసరాల కోసం నిర్మించిన ఇళ్లు భారీగా వ్యాపార సముదాయాలుగా మారడం, రోడ్ల ఆక్రమణ జరుగుతున్నా బల్దియా, పోలీసులు చూసీ చూడనట్లు వదిలేస్తున్నారు. స్థానికంగా కొందరు కిందిస్థాయి అధికారులకు ఆమ్యామ్యాలు అందుతుండటంతో ఈ పరిస్థితి నెలకొందనే ఆరోపణలు వస్తున్నాయి.

ఇప్పటికైనే అధికారులు మేల్కొవాలి.

నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న వ్యాపార సంస్థలపై కఠినంగా వ్యవహరిస్తేనే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం అయ్యే అవకాశం ఉండదని నగరవాసులు కోరుతున్నారు. ప్రమాదం జరిగాక హడావిడి చేయడం కన్నా.. ముందే అప్రమత్తమైతే ప్రాణాలతో పాటు ఆస్తి నష్టం జరగకుండా కాపాడుకునే అవకాశం ఉంటుందని నిపుణులు అంటున్నారు. అంతకంతకూ పెరిగిపోతున్న అగ్ని ప్రమాదాలు తక్షణం మేల్కొవాల్సిన అవసరాన్ని చాటిచెబుతున్నాయి. అగ్ని ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలను అత్యంత పటిష్టం చేయడంతో పాటు వీటికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రజలు కూడ అప్రమత్తంగా ఉండాలి. అగ్నిమాపక సిబ్బంది సైతం విదేశాల్లో వినియోగిస్తున్న అగ్నిమాపక పద్ధతులు, పరికరాలను అందిపుచ్చుకోవాలి. ఈ చర్యలన్నీ తీసుకుంటేనే అగ్ని ప్రమాదాలకు అడ్డు కట్టపడుతుంది. వందల కోట్ల రూపాయల విలువైన ఆస్తులను, అంతకంటే విలువైన మనుషుల ప్రాణాలను రక్షించుకోవడానికి వీలవుతుంది.

షేక్‌పేటలో భారీ అగ్నిప్రమాదం..

శుక్రవారం తెల్లవారుజామున షేక్‌పేట్ ఫిలింనగర్ పరిధిలోని ఓ బిల్డింగ్ మొదటి అంతస్తులో ఉన్న జుహి ఫెర్టిలిటీ సెంటర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్రమంగా అవి పక్కనే ఉన్న ఆకాశ్ స్టడీ సెంటర్‌లో మంటలు అంటుకోవడంతో భారీగా మంటలు ఎగసిపడ్డాయి. దీంతో ప్రాంతంలో పెద్ద ఎత్తున పొగలు కమ్ముకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఐదు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అయితే భారీగా పొగతో రెస్క్యూ ఆపరేషన్‌కు ఇబ్బందులు ఎదురయ్యాయి. మెట్ల ద్వారా మొదటి అంతస్తుకు వెళ్లేందుకు సిబ్బంది ప్రయత్నించినప్పటికీ వీలుకాకపోవడంతో నిచ్చెన సాయంతో పైకిఎక్కి ఫెర్టిలిటీ సెంటర్ అద్దాలు పగులగొట్టి లోపలికి వెళ్లారు. అతికష్టం మీద మంటలను అదుపుచేయగలిగారు. అయితే అదే బిల్డింగ్‌లో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న రిలయన్స్ ట్రెండ్స్‌కు మంటలు వ్యాపించకుండా జాగ్రత్తపడ్డారు. అదేవిధంగా పక్కనే బాయిస్, గల్స్ హాస్టల్స్ ఉండటంతో అప్రమత్తమైన అధికారులు వారందరినీ ఖాళీ చేయించారు. కాగా, విద్యుదాఘాతంతోనే మంటలు చెలరేగాయని అధికారులు వెల్లడించారు.

భవనాన్ని పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

షేక్‌పేట్‌లో జరిగిన అగ్ని ప్రమాదాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తనబృందంతో కలిసి పరిశీలించారు. అగ్నిప్రమాదానికి గల కారణాలను అక్కడి హైడ్రా అధికారులు, ఫైర్ బృందాలను అడిగి తెలుసుకున్నారు. రెండంతస్తుల సెల్లార్‌తో పాటు నాలుగు పై అంతస్తుల భవనం మొత్తం పొగ వ్యాపించిం దని.. రెండో అంతస్తులో వున్న ఆకాశ్ శిక్షణ కేంద్రం బాగా దెబ్బ తినిందని కమిషనర్‌కు తెలి పారు.సీసీ టీవీ ఫూటజీని పరిశీలించి అగ్ని ప్రమా దానికి కారణాలను పరిశీలించాలని ఆదేశించారు. అగ్ని ప్రమాదం ప్రారంభంలోనే అప్రమత్తం చేసే వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని భవన యజమానులకు సూచించారు. నిప్పు రాజుకున్న క్షణాల్లో ఆ సమాచారం హైడ్రా కు చేరేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచుకోవాలన్నారు. ఆర్టిఫీషియ ల్ ఇంటెలిజెన్స్ ను వినియోగించుకోవడంతో పాటు యితర ఉత్తమ పద్ధతులను పాటించాలని సూచించారు.

ఆపరేషన్ స్మైల్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

-స్ట్రీట్ వెండర్ పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి

-అధికారులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి, ఆకేశ్వర్‌రావు తదితరులు

హైదరాబాద్, జనవరి 17,ప్రభాతవార్త: జిల్లాలో బాల్యం నుంచి పక్కదారి పట్టిన పిల్లలను ఆపరేషన్ స్మైల్ లో గుర్తించి పిల్లల పరిరక్షణే ధ్యేయంగా హక్కులు,చట్టాలపై అవగాహన కల్పిస్తూ పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కన్వర్జేన్స్ ఆన్ ఆపరేషన్ స్మైల్ సమావేశంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల హక్కులు చట్టాలపై నిరంతరం అవగాహన కల్పిస్తూ పటిష్ట చర్యలు చేపట్టాలని మహిళా శిశు సంక్షేమ శాఖ తో పాటు అనుబంధ శాఖలైన పోలీస్ రెవెన్యూ,లేబర్ శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో బిక్షాటన చేస్తున్నా పిల్లలు, బాల కార్మికులకులు, వీధి బాలలకు విద్యతో పాటు సంరక్షణ చర్యలు తీసుకోవాలని అలాగే పిల్లలు ఈ విదంగా మారడానికి గల కారణాలు పరిశీలన చేయాలని సూచించారు. హాట్ స్పాట్ ఏరియాలలో గస్తీ చేసి రోడ్డు పై వచ్చే పిల్లలను గుర్తించాలని అలాగే పిల్లల యొక్క ఆధార్, ఇతర డాక్యూమెంట్స్ సేకరించాలని అన్నారు. అలాగే జిల్లాలో బాల్యవివాహాలను అరికట్టాలని 14 నుండి 18 సంవత్సరాల లోపు బాల కార్మికులను రక్షించి సంబంధిత వారిపై కేసులు నమోదు చేసి పిల్లలకు నష్టపరిహారం అందించాలని ఆదేశించారు. ఈ విధంగా జిల్లాలో 28 జోన్లుగా విభజించి ఆపరేషన్ ముస్కాన్, ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాల ద్వారా పిల్లల రక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, జెజె యాక్ట్ ప్రకారం స్వచ్ఛంద సంస్థలు 42 అలాగే ప్రభుత్వ హోమ్స్ 6లలో 2224 మంది పిల్లలు సంరక్షణలో ఉన్నారని అలాగే అందులో 72 మంది పిల్లలను దత్తత ఇవ్వడం జరిగిందని అన్నారు. అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేయాలని నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే స్ట్రీట్ వెండర్లు పిల్లలతో వ్యాపారం చేయించడం నేరమని పిల్లల తల్లిదండ్రులతో పిల్లల హక్కులు చట్టాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నందున అట్టి పిల్లలను రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను, ఆహారం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో సిడబ్ల్యూసి చైర్ పర్సన్ శైలజ, డిసిపి లావణ్య, పిడి ఐసిడిఎస్ అక్కేశ్వర రావు, జిల్లా కార్మిక శాఖ అధికారి జాసన్, ఆర్డీవో రామకృష్ణ, తహసిల్దార్లు, పోలీస్ అధికారులు అనుబంధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

రేషన్ కార్డ్‌ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి..

రేషన్ కార్డ్‌ల జారీ కోసం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మెహదీపట్నం మండలం విజయనగర్ హుమాయున్ నగర్ కాలనీలో రేషన్ కార్డుల జారీ కోసం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వే కోసం నియమించిన బృందం లోని సిబ్బంది అందరు వచ్చిరా లేదా అని పరిశీలించారు. సర్వే కోసం నియమించిన బృంద అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ సర్వే లో తప్పులు లేకుండా భాద్యతతో పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. అర్హులైన వారు ఎవరు కూడ తప్పిపోవద్దని, రిమార్కులు సరిగా రాయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా పౌర సరఫరాల అధికారి రమేష్, రెవిన్యూ, జీహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆ పనులు కరెక్టేనా..?

- రెండేళ్ల క్రితం జరిగిన పనులపై కమిషనర్ ఇలంబర్తి ఆరా

-బిల్లుల చెల్లింపు ఆలస్యానికి కారణాలపై ఉన్నతాధికారులతో చర్చ

-కాంట్రాక్టర్లు, ఇంజనీర్ల పనితీరుపై పలు అనుమానాలు

-నాణ్యత ప్రమాణాలు ..బిల్లుల పున:పరిశీలన చేయాలని ఆదేశాలు

హైదరాబాద్, జనవరి 17,ప్రభాతవార్త: హైదరాబాద్ నగరంలో కాంట్రాక్టర్లు చేసిన పనులపై నిఘా పెట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు వర్క్ మేనేజ్ సిస్టం లోకి జోనల్ కమిషనర్‌లను చేర్చి పనులపై పర్యవేక్షణ చేయాలని జీహెచ్ కమిషనర్ ఇలంబర్తీ ఆదేశాలు జారీచేశారు.ఇటీవల నగర వ్యాప్తంగా పర్యటించిన కమిషనర్ ఇంజనీర్ల పనితీరుపైనా అనుమానాలు, ఆరోపణలు వస్తుండటంతో వారి పర్యవేక్షణ, పనితీరుపైనా ప్రత్యేక దృష్టిసారించారు. ఇటీవల బిల్లులు చెల్లించకపోవడంతో ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చర్చనీయాంశంగా మారాయి. దీంతో కమిషనర్ ఇలంబర్తి సైతం స్పందించి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అయితే బిల్లులు చెల్లిస్తున్న తరుణంలో కొన్ని కండీషన్స్ కూడా పెట్టింది. 2023-25 బిల్లులను మాత్రమే చెల్లిస్తామని, అంతకుముందు చేసిన పనులకు చెల్లించాలంటే చీఫ్ ఇంజినీర్(నిర్వహణ) సర్టిఫికేషన్ తప్పనిసరిగా చేసింది. దీంతో కాంట్రాక్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని ఆరు జోన్లు, 30సర్కిళ్ల పరిధిలో సుమారు 3వేలకుపైగా కాంట్రాక్టర్లు ఉన్నారు. ఇంజినీరింగ్ విభాగం, అర్బన్ బయోడైవర్సిటీ, ఎస్ఎన్డీపీ, హౌసింగ్, చెరువుల విభాగం ఇలా అన్నింటి పనులు చేస్తున్నారు. అయితే కాంట్రాక్టర్లకు జీహెచ్ఎంసీ చెల్లించాల్సిన బకాయిలు రూ.900కోట్లు మాత్రమేనని అధికారులు చెబుతున్నారు. కాంట్రాక్టర్లు మాత్రం రూ.2 వేల కోట్లు ఇవ్వాలని ప్రచారం చేస్తున్నారు.

ఆపనులు తనిఖీచేశాకే బిల్లులు..

రెండేండ్ల క్రితం అంటే 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరాలలో జరిగిన పనులను, వాటికి సంబంధించిన బిల్లులను మరోసారి తనిఖీచేయాలని, బిల్లులుంటే అవి ఎందుకు పెండింగ్ అయ్యాయి..? వాటికి సంబంధించిన పనులు జరిగాయా..? లేదా.? జరిగితే టెండర్ ప్రకారంగా జరిగాయా..? అనే విషయాలను రీచెక్ చేయాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. పాట్ హోల్స్ ఫిల్ చేసిన విషయంలోనూ.. వినాయక నిమజ్జనం సందర్భంగా చేసిన పనులపైనా ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో జోనల్ కమిషనర్ పర్యవేక్షణ చేయాల్సిందిగా కమిషనర్ సూచించినట్టు తెలుస్తుంది.

పలు టెండర్లపైనా ఆరోపణలు.

కొద్దిరోజుల క్రితం వినాయక నిమజ్జనం సందర్భంగా జరిగిన టెండర్లలో అవతవకలు జరిగాయన్న గుసగుసలు నాడు జీహెచ్ఎంసి వర్గాల్లో వినిపించాయి. గణేష్ నిమజ్జనం సందర్భంగా మల్కాజ్‌గిరి మున్సిపల్ సర్కిల్‌లో సిసి రోడ్డు పాచ్ వర్కులకు వార్డు సెప్టెంబర్ 17న టెండర్లను పిలిచారని అయితే, సెప్టెంబర్ 17న వినాయక నిమజ్జనం జరిగితే అదే రోజు టెండర్లను పిలిచి, టెండర్లను ఎప్పుడు ఖరారు చేస్తారు..? ఆ కాంట్రాక్టర్ వర్క్ ఆర్డర్ ఎప్పుడు ఇస్తారు..? ఆ టెండర్ పనులు ఎప్పుడు మొదలు పెట్టి ..ఎప్పుడు పూర్తిచేస్తారు..? అన్న విమర్శలు వచ్చాయి. ఇదంతా కేవలం బిల్లులు స్వాహా చేసేందుకు టెండర్లను పిలిచారనేది ప్రధాన ఆరోపణ వినిపించాయి. ఇప్పుడు ఆపనులు ఎప్పుడు చేశారు. ఎలా చేశారన్న దానిపై ఆరా తీస్తున్నారు. ఇదే తరహాలో గోషామహాల్ సర్కిల్ పరిధిలోని మంగళ్ హాట్ టెండర్లు పిలిచి మూడు నెలల్లో పనులు పూర్తిచేయాలని వర్క్ ఆర్డర్ ఇస్తే.. ఆ పనులను ఆరుమాసాల అనంతరం చేపట్టినా.. వాటికి బిల్లులు ఇవ్వడంపై కాగ్ నివేదిక తప్పుబట్టింది. అక్కడ కూడా ఇంజనీర్ల పనితీరు, కాంట్రాక్టర్ పనులపైనా ఆరోపణలు వచ్చాయి. ఇక్కడ ఏమి జరిగి ఉంటుందనేది బహిరంగ రహస్యం. అలాగే గతంలో చేయని పనులకు బిల్లులు కాజేసిన ఇంజనీర్లపై హైదరాబాద్ సిసిఎస్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదైన సందర్భాలు కూడా ఉన్నాయి. కావున వీటన్నింటిపై ఆరా తీసిన కమిషనర్ చేసిన పనులు, వాటి నాణ్యత, ఇవ్వాల్సింది ఎంతా.. ఎంతబిల్లు పెట్టారు అనే అంశాలపై సంబంధిత అధికారులతో చర్చిస్తున్నట్లు తెలుస్తుంది.

అన్నదాతలకు సిఎం రేవంత్‌రెడ్డి అగ్రపీఠం

- అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

- చేవెళ్లలో 50.ఎకరాల స్థలం మార్కెట్ కమిటీ కోసం కేటాయించాలి

- పండుగలా సాగిన ప్రమాణ స్వీకారోత్సవం

గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్స వేడుకలో ప్రసంగిస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

నార్సింగి, జనవరి 17 ప్రభాతవార్త : తెలంగాణలో సిఎం రేవంత్‌రెడ్డి అన్నదాతలకు అగ్రపీఠం వేసి, రైతు పక్షపాతిగా పేరు తెచ్చుకుంటున్నారని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ వేడుక జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాశ్‌గౌడ్, యాదయ్య, శంకర్, శ్రీహరిలతో కలిసి ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సభా వేదికపై నుంచి ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ 4.సంవత్సరాలుగా పాలకవర్గంను నియమించకుండా రైతులకు అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రంలోనే గుడిమల్కాపూర్ మార్కెట్ చాలా పెద్దదని, ఇక్కడికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన రైతులు నిత్యం కూరగాయలు, పూలు, పళ్లు తీసుకువస్తారని వివరించారు. ప్రజాపాలనలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి నూతన పాలకవర్గ కమిటీని నియమించడం రైతులకు మేలు చేస్తుందన్నారు. పాలకవర్గ సభ్యులు సమిష్టి నిర్ణయాలు తీసుకొని రైతులకు, వ్యాపారులకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. వైఎస్సార్ వలే రేవంత్‌రెడ్డి సైతం రైతుల సంక్షేమం కోసం అహోరాత్రులు కష్టపడుతున్నారన్నారు. ఏకకాలంలో రూ.2లక్షల రైతు ఋణమాఫి చేసి చూపించారని, ఈ నెల 26.వ,తేదీ నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలు ప్రారంభించబోతున్నారని వివరించారు. చేవెళ్లలో 50.ఎకరాల భూమిని వ్యవసాయ మార్కెట్ కమిటీకి కేటాయించాలని సిఎం రేవంత్‌రెడ్డిని కోరుతామని, భూమి కేటాయించిన తరువాత ట్రాఫిక్ సమస్య కారణంగా గుడిమల్కాపూర్ మార్కెట్‌ను అక్కడికి తరలిస్తామని స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు. నాలుగేళ్ల నిరీక్షణ అనంతరం గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియమించడం జరిగిందని, తలారి మల్లేష్‌కు ఆ పదవి దక్కడం సంతోషంను కలిగించిందన్నారు. కష్టపడే వారికి పదవులు వాటంతట అవే వస్తాయన్నారు. అనంతరం గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ఈ పదవి నాకు దక్కడంలో కీలకపాత్ర పోషించిన పెద్దలందరికి కృతజ్ఞతాభిందనాలు తెలుపుతున్నానన్నారు. మార్కెట్ యార్డుకు నిత్యం వచ్చే వందలాది టన్నుల కూరగాయలు, పళ్లు, పూలు పాడవకుండా ఉండేందుకు "కోల్డ్ స్టోరేజీ"లను ఏర్పాటు చేయించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. రైతులకు విశ్రాంతి భవనంను నిర్మిస్తామని, మార్కెట్ మొత్తంను ఆధునీకరిస్తామన్నారు. అన్నదాతలు, కమీషన్ ఏజెంట్లు, ట్రేడర్స్, వినియోగదారులు అందరికి మేలు జరిగేలా ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేస్తామని, రాష్ట్రంలోనే ప్రత్యేక పేరు తీసుకువచ్చేందుకు అహర్నిషలు కష్టపడుతామని మల్లేష్ ముదిరాజ్ స్పష్టం చేశారు. ఈ పదవీ ప్రమాణ స్వీకారోత్సం ఆద్యాంతం పర్వదినంలా సాగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కౌసర్ మోయిజుద్దీన్, మాజిద్ హుస్సేన్, పిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి, సీనియర్ నేతలు పి.చంద్రశేఖర్‌రెడ్డి, కె.రామకృష్ణారెడ్డి, ఆర్.నర్సిహ్మా, బి.మహేందర్ గౌడ్, పి.కృష్ణారెడ్డి, పాపిరెడ్డి, కె.అశోక్ యాదవ్, జి.వెంకటేష్ యాదవ్, రాందాస్ ముదిరాజ్, టి.కృష్ణ, రాంప్రసాద్, రాంబాబుగౌడ్, నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్, కౌన్సిలర్ లక్ష్మీ ప్రవళిక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో తృటిలో తప్పిన ప్రమాదం

తృటిలో తప్పిన ప్రమాదం.జెట్ వీల్‌కు మరమ్మత్తులు చేస్తున్న దృశ్యం

గన్‌ఫౌండ్రి,జనవరి 17ప్రభాతవార్త: అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో భాగంగా నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేసిన జెట్‌వీల్ ద్వారా సందర్శకులకు తృటిలో తప్పిన ప్రమాదం.ఈసంఘటన గురువారం రాత్రి నుమాయిష్ మైదానంలో చోటు చేసుకుంది.ప్రతియేటా మాదిరిగానే ఈయేడు కూడా(నుమాయిష్)మైదానంలోఅమ్యూజ్‌మెంట్ రైడ్‌లో సందర్శకులు పెద్ద ఎత్తున్న ఎక్కి తిరుగుతున్నారు.ప్రమాదవశాత్తు అమ్యూజ్‌మెంట్ రైడ్‌లో25నిమిషాలకుపైగా తలక్రిందులుగా నిలిచిపోయింది.దీంతో అందులో ఎక్కిన సందర్శకులు తమ ప్రాణాలను అరచేతి పెట్టుకుని బతుకు జీవుడా అని చూస్తుఉండిపోయారు.అమ్యూజ్‌మెంట్ రైడ్‌లో 25నిమిషాలపైగా తలక్రిందులుగా ఉండటంతో సందర్శకులు కేకలు వేశారు.బ్యాటరీ సమస్యల కారణంగా ఊహించని విధంగా ఆగిపోవడంతో సందర్శకులను ఆందోళనకు గురయ్యారు.ఎగ్జిబిషన్‌ను తిలకించేందుకుగాను వచ్చిన సందర్శకులుతమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకున్నారు.కొద్దిసేపటి తరువాత వారిని సురక్షితంగా కిందకు దించడం జరిగింది. స్వల్పగాయాలతో కొందరు బయటపడ్డారు.ఘోర ప్రమాదం నుంచి బయటపడ్డారు.ఒకవేళ ప్రమాదం జరిగి ఉంటేపెద్ద ఎత్తున్న ప్రాణ నష్టం సంభవించేది.ఇంత జరిగినా అటు ఎగ్జిబిషన్ సోసైటి,ఇటుబేగంబజార్ పోలీసులు చూసిచూడనట్లు వ్యవహరించారు.గత రెండు సంవత్సరాల క్రితం ఇలాంటి సంఘటన చోటు చేసుకుంది.

టిప్పర్ ఢీ కొట్టడంతో తల్లి,కూతురు మృతి

మైలార్‌దేవ్‌పల్లి జనవరి17,ప్రభాతవార్త : టిప్పర్ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో తల్లి.కూతురు మృతి చెందిన సంఘటన మైలర్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..లంగర్ హౌస్ ప్రాంతానికి చెందిన అజీమ్ ఈ నెల 16వ తేదీ రాత్రి పదకొండు గంటల ప్రాంతంలో భార్య పిల్లల తో కలిసి ద్విచక్ర వాహనం పై పల్లి చెరువు రహదారి మీదుగా కందికల్ గేటు ప్రాంతానికి వెళ్లి తూ న్నాడు. అదే సమయం లో వెనుక నుంచి అతి వేగంగా వచ్చిన టిప్పర్ ఢీ కొట్టింది.ఈ సంఘటనలో తీవ్ర గాయాల పాలైన అజీమ్ భార్య రు క్ష నా బాగం (39).షిఫా బేగం (3)లు మృతి చెందారు.కొడుకు మీజమిల్.తండ్రి అజీమ్‌లు గాయాల పాలయ్యారు. ప్రమాదానికి కారకుడైన టిప్పర్ డ్రైవర్ మామిడి పల్లికి చెందిన శివను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ కేసును మైలార్ దేవ్ పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రిలయన్స్ ట్రెండ్స్‌లో అగ్ని ప్రమాదం

బంజారాహిల్స్ జనవరి 17,ప్రభాతవార్త షేక్‌పేట డ్యూక్స్ ఆవెన్యూ భవనంలో శుక్రవారం ఉదయం అగ్ని ప్రమాదం సంభవించింది.భవనంలోని రెండవ అంతస్థులో ఉన్న ఆకాశ్ ఐఐటీ, నీట్ కోచింగ్ సెంటర్‌లో శుక్రవారం తెల్లవారుఝామున షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగాయి.ఒక్క సారిగా రెండు మూడు అంతస్థులకు మంటలు వ్యాపించాయి.ఇది గమనించిన సెక్యూరిటీ సిబ్బంది అగ్ని మాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు.సుమారు రెండు గంటల పాటు శ్రమించిన అగ్ని మాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు.భవనం మొత్తం అద్దాలతో ఉండటంతో దట్టమైన పొగతో నిండిపోయింది.కొచింగ్ సెంటర్‌లోని కంప్యూటర్లు,ఫర్నీచర్,ఎలక్ట్రానిక్ సామాగ్రి పూర్తిగా కాలిపోయాయి.ప్రమాద సమమంలో భవనంలో చిక్కుకున్న ముగ్గురు ఉద్యోగులను అగ్ని మాపక సిబ్బంది సురక్షితంగా కిందికి తీసుకు వచ్చి రక్షించారు.ఆస్తినష్టం వివరాలపై అంచనా వేస్తున్నారు.

బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు ఫుట్‌పాత్‌పై అక్రమణల తొలగింపు

-భారీఎత్తున పోలీసుల మోహరింపు

-అధికారులతో వ్యాపారుల వాగ్వాదం

ఆక్రమణలను పర్యవేక్షిస్తున్న అదనపు డీసీపీ రామ్‌దాస్ తేజావత్ తదితరులు

చిక్కడపల్లి, జనవరి 17 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు ఆనుకుని ఫుట్‌పాత్‌లపై అక్రమంగా ఏర్పాటు చేసిన డబ్బాలను సెంట్రల్ జోన్ ట్రాఫిక్ పోలీసులు, లా అండ్ ఆర్డర్ పోలీసుల సహాయంతో జిహెచ్ఎంసి టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు శుక్రవారం తొలగించారు. గత కొన్ని సంవత్సరాలుగా పార్కు ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకుని వ్యాపారాలను నిర్వహించుకుంటున్న విషయం తెలిసిందే. ఈ విషయంలో గతంలో కూడా జిహెచ్ఎంసి టౌన్‌ప్లానింగ్ అధికారులు ప్రత్యామ్నాయం చూసుకోవాలని ఏ క్షణాన్నైనా తొలగించాల్సి ఉ

కిక్ బాక్సింగ్ నేషనల్ స్థాయిలో కృష్ణ కిషోర్‌కు బోర్జ్ మెడల్

కృష్ణ కిషోర్‌ని అభినందిస్తున్న కొలన్ శ్రీనివాస్ రెడి

నిజాంపేట్, జనవరి 17, ప్రభాతవార్త

నిజాంపేట్ ఇందిరమ్మ కాలనీ పేస్ 3 నివాసులు పొన్నగంటి దస్తగిరి, కవిత దంపతుల కుమారుడు కృష్ణ కిషోర్ కిక్ బాక్సింగ్ నేషనల్ స్థాయికి ఎంపికయి బోర్జ్ మెడల్ పథకాన్ని సాధించాడు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి కృష్ణ కిషోర్‌ని అభినందించి ఇలానే మీ అమ్మానాన్నలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేహా, స్వామి, లక్ష్మీ, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

సాధారణ సమీక్షా సమావేశం

సమీక్ష సమావేశం మాట్లాడుతున్న మేయర్

నిజాంపేట్, జనవరి 17, ప్రభాతవార్త

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కోలన్ నీలా రెడ్డి అధ్యక్షతన, కమీషనర్ సాబేర్ అలి, ఎస్.ఇ సత్యనారాయణ, బాచుపల్లి, నిజాంపేట్ ప్రాంత సంబంధిత కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులతో కలిసి శుక్రవారం సాధారణ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాచుపల్లి, నిజాంపేట్ ఆయా డివిజన్ల పరిధిలో పలు నిర్మాణ అభివృద్ధి పనులు, కావాల్సిన మౌలిక సదుపాయాలు, వసతులు, అవసరమైన నిధులు, పెండింగ్ దశలో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు, వాటి పూర్తి వంటి కీలక అంశాలపై ప్రజాప్రతినిధుల సలహాలు సూచనలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి ప్రాంత కార్పొరేటర్లు ఆగం పాండు ముదిరాజ్, విజయలక్ష్మీ, గాజుల సుజాత, ఆగం రాజు ముదిరాజ్, కోలన్ వీరేందర్ రెడ్డి, కాసాని సుధాకర్ ముదిరాజ్, బాలాజీ నాయక్, కాసాని శిరీష ముదిరాజ్, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, చంద్రగిరి జ్యోతి, నిజాంపేట్ ప్రాంత కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, మేకల వెంకటేష్, రవి కిరణ్, ఆవుల పావని యాదవ్, రాజేశ్వరి చౌదరీ, జ్యోతి రెడ్డి, బొర్రా దేవీ ముదిరాజ్, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేశ్ ముదిరాజ్, ఏనుగుల అభిషేక్ రెడ్డి, ఎన్ఎంసి మేనేజర్ పవన్ కుమార్, ఆయా విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై మత పరమైన నిర్మాణాలు తొలగించాలి

ప్రసంగిస్తున్న తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు

చిక్కడపల్లి, జనవరి 17 ప్రభాతవార్త: తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం (టిపిఎస్ కే) తెలంగాణ సిటిజన్స్ రైట్స్ అసోసియోషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నగరంలో 533గుడి,మస్జిద్, చర్చిలు రోడ్ల ఆటంకంగా ఉన్నాయని, వీటిని తోలగించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇస్తే జిహెచ్ఎంసి కేవలం 26 మాత్రమే తోలగించారని, ఈ విషయంలో జిహెచ్ఎంసి పూర్తిగా విఫలమైందన్నారు. 114 స్మశాన వాటికలు, 357 రోడ్లను ఆక్రమణకు గురైనాయని అన్నారు. తక్షణమే మత పరమైన నిర్మాణాలపై ఓ కమిటీ వేసి, తక్షణమే విచారణ చర్యలు తీసుకోవాలని, 2012 హైకోర్టు ఆదేశించినా నేటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందని వారన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల మూలంగానే ఉదాసీనత కోనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి గిరిష్ అద్యక్షుడుగా వ్యవహరించారు. టిపిఎస్‌కే గౌరవ అద్యక్షుడు జి రాములు, కులనిర్మూలన సంఘం అధ్యక్షుడు వహిద్,గంజి ఈశ్వర్ లింగం, వై సౌమ్య, జి.యాదగిరిరావు, తుమ్మ భాస్కర్, శ్రీమన్నారాయణ, ఐద్వా అరుణ శారదాదేవి, మహేష్ దుర్గే తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సుమాస్ మ్యూజిక్ అకాడమీ వార్షికోత్సవం

చిక్కడపల్లి, జనవరి 17 ప్రభాతవార్త: సుమాస్ మ్యూజిక్ అకాడమీ ద్వితీయ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా అన్నమయ్య, పదసుమార్చనం కార్యక్రమం ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సిటీ కల్చరల్ లో అన్నమయ్య కళాసమితి అధ్యక్షురాలు జి. సుమలత (నకిరేకల్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సంగీత గురువు స్వర ఘనపాటి జీవీకే ప్రభాకర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుమాస్ మ్యూజిక్ అకాడమీ స్థాపించి రెండు సంవత్సరాల కాలంలోనే విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. గాయనీ సుమలత తన మధురమైన గాత్రంతో చిన్నారులకు సంగీత రంగంలో శిక్షణ ఇస్తూ.. అనేక మందిని గాయకులుగా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. గాన సరస్వతి ఆర్. జ్యోతి కరవోకే సహకారంతో గాయనీ, గాయకులు ఆర్ విజయలక్ష్మి, కె. శోభలత, బి. ఉషారాణి, పి.భారతి, వి. సంగీత, ఎస్. హేమలత, బి. ముక్త, పి.శ్యామ్ మోహన్ రావు, కెవి సుబ్బారావు, పి. గిరిధర్ రావు, పి.చక్రధర్ రావు, కె. రాంబాబు, కె.సాయి శ్రేష్ఠ , టి.సా యి వైభవి అనిపించిన సినీ గీతాలతో పాటు నటరాజ్ డ్యాన్స్ అకాడమీ అధ్యక్షురాలు రమాదేవి శిష్యబృందం ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులకు ఆకట్టుకున్నాయి. కార్యక్రమం లో రిటైర్డ్ జడ్జి నేరెళ్ల మాల్యాద్రి , సినీ దర్శకులు బాబ్జి పాల్గొన్నారు.

మారేడ్‌పల్లి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో డిసిపి తనిఖీలు

పోలీస్ స్టేషన్‌లో పరిశీలిస్తున్న డీసీపీ

కంటోన్మెంట్, జనవరి 17 ప్రభాతవార్తః మారేడ్‌పల్లి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం డిప్యూటీ కమిషనర్ (ట్రాఫిక్) రాహుల్ హెగ్డే, నార్త్‌జోన్ ఏసీపీ (1) శంకర్‌రాజులు ఇన్స్పెక్షన్ చేశారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ జె భాస్కర్, ఇతర సిబ్బందితో ఇంటరాక్ట్ అయ్యారు. వారికి పలు సూచనలు ఇచ్చారు. నీటర్నఅవుట్ విజిబుల్ పోలీస్ సింగ్, జీరో టార్లెన్స్ పబ్లిక్‌లో ఎలా మాట్లాడాలో సూచనలు ఇచ్చారు. పోలీస్ స్టేషన్‌ను పరిశీలించడం, పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన రికార్డ్లు ఇన్స్పెక్షన్ చేశారు.

ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్‌ను అరెస్ట్ చేయాలి : సిపిఐ

జగద్గిరిగుట్ట, జనవరి 17, ప్రభాతవార్త

సంక్రాంతి రోజు ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ దేశ స్వాతంత్ర్యంపై చేసిన వాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ వద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బీజేపీ నాయకత్వం వారు తరుచుగా రాజ్యాంగంపై, అంబేద్కర్ పై, ఇప్పుడు ఈ దేశ స్వాతంత్ర్యంపై వక్రీకరిస్తూ మాట్లాడటం వారికి ఈ దేశ స్వాతంత్ర్యంపై ఉన్న ద్వేషాన్ని నిరూపిస్తుందన్నారు. గతంలో కూడా జాతీయ పతకాన్ని ఎగురవెయ్యకుండా అవమానించారని, మళ్ళీ ఇప్పుడు తమ నిజస్వరూపాన్ని బయటపెడుతున్నారని దీని వెనుకాల పైకి హిందూ అనే పదాన్ని ఉపయోగించుకుంటున్నారే తప్ప వారి అసలు ఉద్దేశ్యం మను సిద్ధాంతాన్ని ఈ దేశంలో అమలు చెయ్యడేమేనని అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ గతంలో హిందూ అనే పదాన్ని వాడేదని కానీ నేడు సనాతన లేక మను ధర్మం అంటున్నారని అంటే వారికి హిందూ అనే పదం కూడా వాడరని ఎందుకంటే వారికి ఆ పదం పైన కూడా అభ్యంతకరమేనని అన్నారు. ఇది తెలియకుండా కింది వర్గాల వారైన బహుజనులు, దళితులు, అగ్రవర్ణాలైన రెడ్డి, కమ్మ, కాపు, వెలమ కులాల ప్రజలు కూడా వారికి మద్దతు పలుకుతున్నారని అన్నారు. స్వాతంత్ర్యం అంటే ఒక పరిపాలకులు పోయి మన పరిపాలకులు రావడమని

నిరసన తెలుపుతున్న సిపిఐ నాయకులు

మరి నేడు మోహన్ భగవత్ రాముడిని ప్రతిష్టించాకే స్వాతంత్ర్యం వచ్చిందని పలకడం స్వాతంత్రం కోసం అమరులైన భగత్సింగ్, చంద్రశేఖర్, సుభాషచంద్ర బోస్, ఝాన్సీ లక్ష్మీబాయి, శివాజీ మహారాజ్ లాంటి త్యాగాలను తక్కువ చెయ్యడేమానని అన్నారు. మరోసారి స్వాతంత్ర్యంపై వక్రీకరించి మాట్లాడకుండా చెయ్యాలంటే మోహన్ భగవత్‌ను వెంటనే అరెస్టు చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు హరినాథ్, సహాయ కార్యదర్శి దుర్గయ్య, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు రాములు, శాఖ కార్యదర్శులు సహదేవరెడ్డి, వెంకటేష్, నాయకులు ఇమామ్, సోమన్న, సామెల్, బాబు, అయోధ్య, యాదగిరి, ఆశప్ప, జంబూలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం రోహిత్ వేముల కేసును పునర్విచారణ జరపాలి

సైఫాబాద్, జనవరి 17 ప్రభాతవార్త: భారత రత్న డా.బి.ఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం దేశంలో పటిష్టంగా అమలు చేయాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాల్లో ప్రజాస్వామ్యం, లౌకిక, సమతా వాతావరణం కోసం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టి దళిత బహుజన జాతుల విద్యార్థి లోకం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటిలో రిసెర్చ్ స్కాలర్, అంబేద్కర్ వాది, దళిత బహుజన విద్యార్థి ఉద్యమ నాయకుడు రోహిత్ వేముల చక్రవర్తి 9వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. రోహిత్ వేముల కేసును పునర్విచారణ చేసి మృతికి కారణమైన బిజెపి నాయకులను అరెస్టు చేయాలని, రోహిత్ తల్లి రాధికమ్మకు న్యాయం చేసి అదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సెంట్రల్ యూనివర్శిటిలో అధికార యంత్రాంగంపైన కేంద్ర ప్రభుత్వం కాషాయి బిజెపి, ఆర్ఎస్ఎస్, విహెచ్‌పి, ఎబివిపి వంటి మనువాద

రోహిత్ వేముల చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న వడ్లమూరి, ఇటీకాల తదితరులు

రాజకీయ మాఫియా రాజ్యం ఏలుతున్నదని ఆయన ధ్వజమెత్తారు. ఆ సంస్థలతో పోరాడిన క్రమంలో వారి కుట్రలతోనే వేముల మరణించడం చాలా బాధకరమన్నారు. ఆయన జీవిత త్యాగం మరణం ద్వారానైనా కుల వివక్షత, అణిచివేతలకు వ్యతిరేకంగరా ఎస్సీ, ఎస్టీ, బిసి సమాజం ఐక్యతా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ విద్యార్థి నేత ఇటీకాల గణేష్, ఎమ్. రవీందర్, చిప్పరి సుబ్బారావు, నక్కా దేవేందర్ తదితరులు పాల్గొని రోహిత్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

షాబాద్ రైతు దీక్షకు భారీగా తరలివెళ్లిన బిఆర్ఎస్ నేతలు

నార్సింగి, జనవరి 17 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు నాయకత్వంలో శుక్రవారం షాబాద్‌లో జరిగిన రైతు దీక్ష, జంగ్ సరైన్ కార్యక్రమానికి బిఆర్ఎస్ నేతలు భారీ ఎత్తున తరలి వెళ్లారు. జై తెలంగాణ... జైజై తెలంగాణ... కేటీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి... అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ సభాస్థలికి వెళ్లారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లడుతూ ఏడాది కాలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, 420.హామీలు నెరవేర్చడం లేదన్నారు. రైతు రుణమాఫీ ఇంకా 30.శాతం మందికి చెయ్యలేదని, రైతు బంధు ఒక్కరికి కూడా ఇవ్వలేదన్నారు. గారడి మాటలతో, ఆచరణకు నోచుకోని దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు ఖాజానా లేదని తప్పించుకోవాలని చూస్తుందన్నారు. ఎంత ఆదాయం వస్తుంది? ఎంత జీతాలకు, ఎంత సంక్షేమ పతకాలకు ఖర్చవుతుందో? తెలియకుండానే దొంగ హామీలిచ్చి రాష్ట్ర ప్రజలను

షాబాద్‌లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన రైతు దీక్ష, జంగ్ సరైన్ కార్యక్రమానికి బండ్లగూడ నుంచి తరలివెళ్తున్న ఆ పార్టీ నేతలు.

మోసం చేశారన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనతో హైదరాబాద్ బ్రాండ్ దెబ్బతిన్నదని, హైడ్రాతో రియాల్టర్లు, బిల్డర్లు భయపడిపోయారని, భూముల ధరలు ఒక్కసారిగా పడిపోయాయన్నారు. ఒక్క ఏడాది కాంగ్రెస్ పాలనతో అభివృద్ధిలో ఐదేళ్ల కాలం వెనక్కి వెళ్లామన్నారు. రైతు దీక్షకు తరలి వెళ్లిన వారిలో బిఆర్ఎస్ నాయకులు రాముడు యాదవ్, రవీందర్‌రెడ్డి, శాంతి నాయక్ తదితరులు ఉన్నారు.

రెండు ఎకరాల భూమి కబ్జాకు యత్నం..

ఇరు వర్గాలపై కేసు నమోదు చేసిన గచ్చిబౌలి పోలీసులు..

గచ్చిబౌలి, జనవరి 17, ప్రభాతవార్త

రెండు ఎకరాల భూమి కబ్జాకు యత్నం ఘటనలో ఇరు వర్గాలపై కేసు నమోదు చేసిన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శుక్రవారం గచ్చిబౌలి ఇన్స్పెక్టర్ హాబీబుల్లఖాన్ తెలిపిన వివరాల ప్రకారం కొండాపూర్ సర్వే నెంబర్ 87/2లో 6.23 ఎకరాల స్థలం ఉంది. చింతల లక్ష్మమ్మ వద్ద 2006లో 2.08 ఎకరాల స్థలాన్ని వై.వి స్వర్ణలత కొనుగోలు చేశారు. అట్టి స్థలాన్ని ఎల్ అండ్ టి కంపెనీకి లీజ్‌కు ఇచ్చారు. ప్లేస్ గడువు ముగియడంతో ఎల్ అండ్ టి కంపెనీ స్థలాన్ని ఖాళీ చేశారు. డిసెంబర్ 2న గుర్తు తెలియని వ్యక్తులు అట్టి స్థలంలో బోర్డు పాతి, ఫోన్ నెంబర్ పెట్టారు. ఆ నెంబర్‌కు ఫోన్ చేయగా ఏ. అనిల్ రెడ్డి అనే వ్యక్తి మాట్లాడాడు. డాక్యుమెంట్లు ఉన్నాయని చెప్పి చూపించలేదు. 5న అక్కడికి తమ మనుషుల వెళ్ళగా నరసింహారెడ్డి పేరిట ఉన్న బోర్డును తొలగించి మరో బోర్డు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వారి మనుషులపై రాళ్లతో దాడి చేశారు. కబ్జాకు పాల్పడిన అనిల్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈనెల 8వ తేదీన ఉదయం 11.30 గంటలకు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇది ఇలా ఉండగా కొండాపూర్ సర్వేనెంబర్ 87లో డిసెంబర్ 30న వై.వి సుబ్బారెడ్డి, వై.వి స్వర్ణలత అనుచరులు జెసిబితో మా స్థలంలో చదును పనులు చేపట్టారని నరసింహారెడ్డి సూపర్వైజర్ షేక్ జమీల్ ఈనెల 8న మధ్యాహ్నం రెండున్నర గంటలకు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇరువర్గాల ఫిర్యాదులు పరిశీలించి ఇరువర్గాలపై కేసులు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ హాబీబుల్లఖాన్ తెలిపారు. ఇది ఇలా ఉంటే అనిల్ రెడ్డి అనే వ్యక్తి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు బంధువని తెలిసింది.

బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీసుల పట్ల వ్యాపారి దురుసు ప్రవర్తన...

బంజారాహిల్స్ జనవరి 17.ప్రభాతవార్త

నెంబర్ ప్లేటు లేకుండా రాంగ్ పార్కింగ్ చేసిన ఓ వాహనాన్ని శుక్రవారం బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీసులు ఆపి అడిగే ప్రయత్నం చేసిన ట్రాఫిక్ పోలీసుల పట్ల వ్యాపారి దురుసుగా ప్రవర్తించడంతో పాటు బూతులు తిట్టిన ఘటన బంజారాహిల్స్ పరిధిలో చోటు చేసుకుంది.శుక్రవారం బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీసులు రాంగ్ పార్కింగ్ చేస్తున్న ప్రాంతాలను తనిఖీ చేస్తున్న సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది.బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 14లో నెంబర్ ప్లేటు లేకుండా రాంగ్ పార్కింగ్‌లో ఉన్న ద్విచక్రవాహనాన్ని గుర్తించిన ట్రాఫిక్ పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకోవడంతో అక్కడ ఉన్న సదరు వాహన దారుడు ఏంది రోడ్డు పైన పార్కింగ్ చేస్తే ఫైన్ రాసుకోండి.బండిని ఎందుకు తీసుకుపోతారు అంటూ ట్రాఫిక్ కానిస్టేబుల్‌పైన బూతులతో రెచ్చిపోయాడు.ఇదే సమయంలో అక్కడికి చేరుకున్న ట్రాఫిక్ ఎస్సై సుమన్ వాహనం రాంగ్ పార్కింగ్ చేసి ఉందని,నెంబరు ప్లేటు కూడా లేకుండా 20వేల కిలోమీటర్లు తిరిగిందని,ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని అతడిని నిలదీయడం,ఇదే సమయంలో స్థానికులు అతన్ని వారించడంతో వివాదం సద్దు మణిగింది.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై సుమన్ ప్రభాత వార్త తో మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ఎవరూ రోడ్లను బ్లాక్ చేయవద్దని,ఇలా చేస్తే ఆ ప్రాంతంలో ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుందన్నారు.అలా ఎవరూ చేయవద్దని,నెంబర్‌ప్లేటు లేని వాహనాలు,రాంగ్ పార్కింగ్ పైన కేసులు నమోదు చేస్తామని తెలియజేసారు.ట్రాఫిక్ పోలీసులు నిత్యం వాహన దారుల ప్రయాణం సాఫీగా సాగాలన్న ఉద్దేశ్యంతోనే రోడ్లపైన విధులు నిర్వర్తిస్తుంటారని,అలాంటి ట్రాఫిక్ పోలీసుల పట్ల ఎవరూ దురుసుగా ప్రవర్తించవద్దని ఎస్సై సూచించారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాలెండర్ ఆవిష్కరణ

అత్తాపూర్ జనవరి17,ప్రభాతవార్త :

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నూతన సంవత్సర క్యాలెండర్ ను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని అగ్రి హబ్ లో సాయంత్రం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తో కలిసి ఆయన విశ్వవిద్యాలయం 2025 సంవత్సరపు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి ఉపకులపతి జానయ్య,అలాగే ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి చర్చించారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారంలో రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంద్రపాల్ రెడ్డి పాల్గొని నూతన చైర్మెన్ తలారి మల్లేష్ ముదిరాజ్ ,వైస్ చైర్మెన్ ,డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ

బేగంపేట జనవరి 17,ప్రభాతవవార్త

మహిళల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఉపయోగపడతాయని,ఏబీవీ ఫౌండేషన్ అధ్యక్షురాలు జి.కావ్య కిషన్‌రెడ్డి,సనత్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ,బీజేపీ నాయకులు మర్రి శశిధరరెడ్డిలు అన్నారు.సంక్రాంతి సందర్భంగా రాంగోపాల్‌పేట డివిజన్ కార్పోరేటర్ చీరె సుచిత్ర శ్రీకాంత్ ఆధ్వర్యంలో సింధు కాలనీలోని వెంకట్రావ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ గ్రౌండ్‌లో సంక్రాంతి,రంగోలి ముగ్గుల పోటీలు నిర్వహించారు.వాటిలో విజేతలైన వారికి బహుమతులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఏబీవీ ఫౌండేషన్ అధ్యక్షురాలు గంగాపురం కావ్య కిషన్ రెడ్డి,సనత్‌నగర్ మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధరరెడ్డిలు హాజరయ్యారు.ఈ ముగ్గుల పోటీలో మొత్తం 54మంది మహిళలు పాల్గొని రంగు రంగుల రంగవల్లులను వేసారు.వారిలో ముగ్గురు విజేతలను ఎంపిక చేసారు.మొదటి విజేత భాగ్యలక్ష్మికి మిక్సర్ గ్రైండర్,రెండవ విజేత ప్రసన్న కుమారికి సిలికాన్ రోస్టర్,మూడవ విజేత ద్రాక్షాయణికి స్టీల్ ప్రెజర్ కుక్కర్ లను విజేతలకు కావ్యాకిషన్ రెడ్డి,మర్రి శశిధరరెడ్డి చేతుల మీదుగా అందజేసారు.మిగిలిన విజేతలకు కన్సోలేషన్ బహుమతులు అందించారు.మహిళల

సంక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తున్న కావ్యకిషన్‌రెడ్డి,మర్రి శశిధర్‌రెడ్డిలు.

కోసం ఇలాంటి పోటీలు నిర్వహించినప్పుడే వారిలో ఉన్న ప్రతిభ బయటకు వస్తుందని,ఇలాంటి కార్యక్రమాలు డివిజన్ లో తరచూ నిర్వహించాలని కావ్య కిషన్ రెడ్డి కార్పోరేటర్ చీరె సుచిత్ర కు సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ ఉపాధ్యక్షుడు చీరె సత్యనారాయణ(శ్రీకాంత్),స్వప్న,నిర్మల, కవిత,జయ,విజయలక్ష్మి,కోమలశర్మ,సందీప్ఏనుగుల,నితీష్‌బోలే తదితరులు పాల్గొన్నారు.

స్వావలంబి భారత్ అభియాన్ ఆధ్వర్యంలో లోన్ మేళా

బేగంపేట జనవరి 17.ప్రభాతవార్త

స్వావలంబి భారత్ అభియాన్ తెలంగాణా ప్రాంతం ఆధ్వర్యంలో నిర్వహించనున్న లోన్ మేళా కార్యాక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను స్వావలంబి భారత్ కార్యాలయంలో విడుదల చేసినట్లు ప్రాంత ప్రచార ప్రముఖ్ కేశవ్‌సోనీ ఒక ప్రకటనలో తెలియజేసారు.జీహెచ్ఎంసీ పరిధిలోని తయారీ,వర్తక రంగాలలో చిన్న వ్యాపార ఔత్సాహికులకు ఊతమివ్వడానికి ,యువ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందించడానికి స్వావలంబి భారత్ అభియాన్ ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా సహకారంతో ముద్ర లోన్ సంబంధించిన శిశు (50,000వరకు)కిషోర్ (50,001 నుంచి 5లక్షల వరకు,తరుణ్ (5,00,001నుంచి 10లక్షల వరకు మరియూ స్టార్టప్ ఇండియా (50లక్షల వరకు) రుణాలను అందించడానికి ఫిభ్రవరి ఆఖరి వారంలో లోన్ మేళా నిర్వహించనున్నట్లు ఆయన తెలియజేసారు.ఈ లోన్ మేళాకు సంబంధించిన పోస్టర్ విడుదల కార్యక్రమంలో స్వావలంబి భారత్ అభియాన్ ప్రాంత కన్వీనర్ రమేష్ గౌడ్,కో కన్వీనర్ ఇంద్రసేన్ రెడ్డి,రచ్చ శ్రీనివాస్,సిద్దుల అశోక్, సుధాకర్ శర్మ,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

రచయిత్రి స్వాతిశ్రీపాదకు సుశీలా నారాయణరెడ్డి సాహితీ పురస్కారం

రవీంద్రభారతి, జనవరి 17 ప్రభాతవార్త : ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసమయి, శ్రీమతి సుశీలా నారాయణరెడ్డి ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో ప్రముఖ రచయిత్రి స్వాతి శ్రీపాదకు శ్రీమతి సుశీలానారాయణరెడ్డి సాహితీ పురస్కారం 2025 ప్రదానం చేస్తున్నట్లు రసమయి సంస్థ అధ్యక్షుడు డా. ఎం.కె. రాము, ట్రస్ట్ నిర్వాహకురాలు సి.గంగ శుక్రవారం మీడియాకు తెలిపారు. రవీంద్రభారతి ప్రధాన మందిరంలో 20 సోమవారం రాత్రి తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.రాధారాణి విచ్చేసి విశిష్ట అతిథులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ఎం.నరసింహప్ప, ఆచార్య వంగరి త్రివేణి, డా. జె.చెన్నయ్య, ఎం.కె.ఆర్.ఆశాలత తదితరులతో కలిసి ప్రముఖ రచయిత్రి స్వాతి శ్రీపాదను ఘనంగా సత్కరించి సుశీలానారాయణరెడ్డి సాహితీ పురస్కారం, పురస్కారంతోపాటు లక్ష రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేస్తారని వారు వివరించారు. సభకుముందు సాంస్కృతిక కార్యక్రమాల్లో గురువు కె.రామాచారి నిర్వహణలో ఆయన శిష్యబృందంచే సినారె గానవైభవం; డా. ఎం.కె. రాము రచించిన మహాకవి డా. సి.నారాయణరెడ్డిపై ఇందిర శిష్యబృందంచే నృత్యగీతం ప్రదర్శనలు ఉంటాయని ఎం.కె. రాము, సి.గంగలు పేర్కొన్నారు.

యువ భువనవిజయం సాహిత్య సంగీతరూపకం

నాంపల్లి, జనవరి 17 ప్రభాతవార్త : శ్రీకృష్ణదేవరాయ

బాధితులకు న్యాయం చేస్తాం : ఎమ్మెల్యే శ్రీగణేష్

చిన్నతోకట్ట గ్రామ సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్,జనవరి 17 ప్రభాతవార్త: ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో భూములు, స్థలాలు కోల్పోతున్న బాధితులకు న్యాయం చేసేందుకు సిఎం రేవంత్ రెడ్డి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్. శ్రీగణేష్ తెలిపారు. శుక్రవారం బోయిన్‌పల్లి చిన్నతోకట్టలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు దేశ వ్యాప్తంగా రోడ్ల విస్తరణ జరుగుతుందన్నారు. ట్రాఫిక్ కష్టాలు తీర్చడానికి ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతుందన్నారు. భూములు కోల్పోతున్న స్థల యజమానులకు చట్ట ప్రకారమే నష్ట పరిహారం చెల్లిస్తామన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు కొంత మందికి ఇబ్బంది, నష్టం జరగడం సహజమన్నారు. కానీ స్థలాలు, వ్యాపార సముదాయాలు నష్టపోతున్న వారికి పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలివేటెడ్ కారిడార్, రోడ్డు వెడల్పులో నష్టపోతున్న బాధితులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి : జంపనప్రతాప్

6వ వార్డు సీతారామ్ పూర్ వీరాంజనేయ స్వామి కమాన్ నిర్మాణానికి పూజలు చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్,జనవరి 17 ప్రభాతవార్త: 6వ వార్డు సీతారామ్ పూర్ సాయిబాబా కాలనీలో ప్రసిద్ధిగాంచిన శ్రీ వీరాంజనేయ శివపంచాయతన ఆదిత్య నవగ్రహ దేవాలయ ముఖ ద్వార కమాన్ నిర్మాణానికి, ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నేత జంపన ప్రతాప్ తెలిపారు. శుక్రవారం 6వ వార్డు సీతారామ్‌పూర్‌లోని ఆలయ ఆర్చ్ కమాన్ నిర్మాణానికి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు శంకర్ గౌడ్, సభ్యులు గోపాల్ గౌడ్, నాగభూషణం, సాయిబాబా యాదవ్, నారాయణ, విఘ్నేశ్, శ్రీనివాస్, నందమయ్య, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించాలి
-బేగంపేట ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ పాపయ్య

ప్యారడైజ్ ఫ్లై ఓవర్ సీటీఓ జంక్షన్ వద్ద వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ పాపయ్య

బేగంపేట జనవరి 17,ప్రభాతవార్త

ప్రతి ఒక్క వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని,తమ ప్రాణాలు కాపాడు కోవాలని,బేగంపేట ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ పాపయ్య వాహన దారులకు సూచించారు.జాతీయ భద్రతా వారోత్సవాలు 2025లో భాగంగా శుక్రవారం ఫ్యారడైజ్ ఫ్లై ఓవర్ సీటీఓ జంక్షన్‌లో ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ పాపయ్య ద్విచక్రవాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్రవాహనంపై ప్రయాణించే సమయంలో ఇద్దరూ హెల్మెట్ ధరించాలన్నారు.అలాగే కార్లు ఇతర వాహనాల్లో ప్రయాణించే వారు సైతం తప్పకుండా సీటు బెల్టు ధరించాలన్నారు.యువత మితిమిరిన వేగంతో రెడ్ సిగ్నల్ పడిన సమయంలో కొన్ని ప్రాంతాల్లో సిగ్నల్ జంపింగ్ చేస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారని,సిగ్నల్ జంపింగ్ చేసినా,రాంగ్‌రూట్లో ప్రయాణించినా,ముగ్గురు (ట్రిబుల్ రైడింగ్) ప్రయాణించినా అలాంటి వారిపైన కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ సందర్భంగా తాము తప్పకుండా హెల్మెట్ ధరిస్తామని,సిగ్నల్ జంపింగ్ చేయమని,ట్రిబుల్ రైడింగ్ చేయమని, రాంగ్‌రూట్లో ప్రయాణం చేయమంటూ అక్కడ ఉన్న యువతతో ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ పాపయ్య ప్రమాణం చేయించారు.

గ్యార్వీ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని

గ్యార్వీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, జనవరి 17 ప్రభాతవార్తః బన్సీలాల్‌పేట డివిజన్ దీ క్లాస్ లో శుక్రవారం నిర్వహించిన గ్యార్వీ వేడుకలలో మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. బండ మైసమ్మనగర్‌లోని దీ క్లాస్‌లో గల మోలాలి చిల్లా దర్గాను తలసాని శ్రీనివాస్‌యాదవ్ దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, వెంకటేషన్ రాజు, నిర్వాహకులు ఆజామ్, రుక్ముద్దీన్, అబ్బాస్, ఇమ్రాన్, ఫహీం, ప్రేమ్ కుమార్, కుమార్ యాదవ్, సాయికృష్ణ, జావేద్ ఆసీఫ్, ఆయూబ్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా వైద్యం అందిస్తున్నాం

నీలోఫర్ ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ ఎన్.రవికుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

బేగంబజార్ జనవరి 17ప్రభాతవార్త:

కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా పేద రోగులకు ఉచిత వైద్యను అందిస్తున్నట్లు నీలోఫర్ ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ ఎన్.రవికుమార్ అన్నారు.ఈమేరకు షాలోమ్ ఆఫ్‌హోప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులుసిహెచ్.అశోక్,గన్‌ఫౌండ్రి డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఆర్.ఎ.వినోద్‌కుమార్‌లు నీలోఫర్ ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ ఎన్.రవికుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

కొత్త పథకాల కోసం ఫీల్డ్ సర్వే

-అర్హులైన వారు అధికారులకు పూర్తి వివరాలు అందించాలి
-బేగంపేట సర్కిల్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య.

బేగంపేట జనవరి 17,ప్రభాతవార్త

తెలంగాణా ప్రభుత్వం మరో నాలుగు కొత్త పథకాలు ప్రారంభించేందుకు సిద్ధమైంది.జనవరి 26నుంచి రైతు భరోసా,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పథకాలను తీసుకురానున్నారు.ఈ నేపథ్యంలో వీటికి సంబంధించి లబ్దిదారుల జాబితా తయారీకి సీఎస్ శాంతి కుమారి ఆదేశాలతో ప్రభుత్వం నేటినుంచి ఫీల్డు సర్వే చేపట్టింది.దీంతో నగరంలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ వేగం పుంజుకుంది.ఈ నెల 24నాటికి అర్హుల ఎంపికను పూర్తి చేసి ,25న నివేదికను ఆయా జిల్లాల కలెక్టర్లకు ఇవ్వాలని జీహెచ్ఎంసీ లక్ష్యంగా పెట్టుకుంది.అర్హులను ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారంతో సరిచూసి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నారు.ఈ మేరకు బేగంపేట జీహెచ్ఎంసీ డిప్యూటీ కమీషనర్ వి.సమ్మయ్య బేగంపేట,రాంగోపాల్‌పేట డివిజన్లలో సిబ్బందితో కల్సి వెళ్లి ఫీల్డు సర్వే ను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి వివరాలను సేకరించే వారికి పలు సూచనలు చేసారు.ఇటీవల ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వే చేపట్టింది.ఇందులో భాగంగా రేషన్ కార్డు లేదని,కొత్త రేషన్ కార్డు కావాలనే అభ్యర్థనలు అందాయని,కొన్నేళ్లుగా కొత్త కార్డులు ఇవ్వక పోవడం జన్మించిన శిశువులు,కొత్తగా వచ్చిన కొడళ్ల పేర్లను రేషన్ కార్డుల్లో చేర్చాలంటూ వేలాది మంది దరఖాస్తు చేసుకున్నారు.వీటిని ఫీల్డు స్థాయిలో విచారించి మరోసారి పూర్తి వివరాలు సేకరించేందుకు జీహెచ్ఎంసీ యంత్రాంగం పూర్తి స్థాయిలో రంగంలోకి దిగి వివరాలు సేకరిస్తుంది.ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన డీసీ సమ్మయ్య సిబ్బందికి సూచనలు చేయడంతో పాటు అర్హులైన వారు వారి పూర్తి వివరాలను సిబ్బందికి తెలియజేయాలని ప్రజలకు సూచించారు.

బేగంపేట పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు,కొత్త రేషన్ కార్డుల కోసం నిర్వహించిన ఫీల్డు సర్వేలో పాల్గొన్న డీసీ సమ్మయ్య.

ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు అభినందనలు తెలిపిన శ్రీనివాస్ రెడ్డి

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు అభినందనలు తెలుపుతున్న మేడ్చెల్ గ్రంథాలయ చైర్మన్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి

అడ్డగుట్ట,జనవరి 17 ప్రభాతవార్త: మేడ్చెల్ గ్రంథాలయ చైర్మన్‌గా పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుక్రవారం కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్‌ను తుకారాంగేట్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ గ్రంథాలయాలను ఎలా అభివృద్ధి చేయాలని, నియోజకవర్గంలోని విద్యార్థులకు,పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడే విధంగా గ్రంథాలయాల్లో పుస్తకాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

చిత్తారమ్మ దేవి జాతర స్వర్ణోత్సవాలల్లో కూన శ్రీశైలం గౌడ్

శ్రీ మహా గణపతి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల, జనవరి 17, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం లో శ్రీశ్రీ చిత్తారమ్మ దేవి జాతర స్వర్ణోత్సవాలలో భాగంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి చిత్తారమ్మ గుడిలో మహా గణపతి పూజలో పాల్గొన్నారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ వేద పండితుల ఆశీర్వచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అంతయ్య గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, బాలరాజు, నరసింహ, జి నరసింహ, ఇంద్రసేన గుప్తా, సత్యయ్య, శంకర్ రెడ్డి, ఇంద్రసేనా రెడ్డి, పెంటారెడ్డి, బుచ్చిరెడ్డి, గౌరిశెట్టి శివ తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా రమ నియామకం

కుంచపు రమను సత్కరిస్తున్న నిజాంపేట నివాసితులు

నిజాంపేట్, జనవరి 17, ప్రభాతవార్త

వడ్డెర సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా నిజాంపేటకు చెందిన మెడిటేషన్ నిపుణురాలు కుంచపు రమ నియమితులైన సందర్భంగా శుక్రవారం ఆమెకు ఘన సత్కారం లభించింది. నిజాంపేట నివాసితులతో పాటు ఆమె కుటుంబ సభ్యులు పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మెడిటేషన్ ప్రాధాన్యత గురించి తెలియజేయడమే కాకుండా ఎంతో మందికి మెడిటేషన్‌కు దగ్గర చేసి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తున్న రమ సేవలను కొనియాడారు. మునుముందు మెడిటేషన్ సేవలను విస్తృతం చేసి మరింత మందికి చేరువ చేయాలని ఆకాంక్షించారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,జనవరి 17 ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. 3వ వార్డు అన్నా నగర్‌కు చెందిన కలమ్మకు మెరుగైన వైద్యం కోసం ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 5 లక్షల ఎల్ఓసి పత్రాన్ని ఎమ్మెల్యే శ్రీగణేష్ చేతుల మీదుగా అందజేశారు.

సెంట్రల్ బోర్డు ఫీల్డ్ సలహాదారులుగా బిజెపి కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్

అఫ్జల్‌గంజ్,జనవరి 17ప్రభాతవార్త: సెంట్రల్ బోర్డు ఫీల్డ్ సలహాదారులుగా బిజెపి కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్‌నియమితులయ్యారు.ఈమేరకు సిబిఎఫ్‌సి రీజినల్ అధికారి షపీల్‌కుమార్ రాకేష్‌జైస్వాల్‌ను నియమించినట్లు ఒక ప్రకటనలో ఉత్తర్వులు జారీ చేశారు.ఈసందర్భంగా రాకేష్‌జైస్వాల్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సిబిఎఫ్‌సి సలహాదారులుగా నియమించినందుకుగాను ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్‌ను సన్మానిస్తున్న నార్సింగి మున్సిపల్ కౌన్సిలర్ లక్ష్మీ ప్రవళిక కిరణ్ దృశ్యం.

లక్ష డప్పులు, వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

కార్యక్రమంలో పాల్గొన్న నేతలు

కంటోన్మెంట్, జనవరి 17 ప్రభాతవార్తః లక్ష డబ్బులు వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లక్ష డబ్బులు వెయ్యి గొంతుకల ఉత్సాహ కమిటీ అధ్యక్షులు ఏపూరి సోమన్న కోరారు. బొల్లారంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం దశాబ్దాల కాలంగా పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రాన్ని కూడా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇటుక శ్రీ కిషన్ మాదిగ, దప్పు మల్లికార్జున్ మాదిగ, దుబ్బ మురళి మాదిగ, దుబ్బ మురళి, నవీన్‌చిన్న, సుదర్శన్, బాల్‌రాజ్, రమేష్, శ్రీనివాస్, సుధాకర్, అశోక్ మాదిగలు పాల్గొన్నారు

సుబ్రహ్మణ్యం తక్షణమే తన వ్యాఖ్యిలను ఉపసంహరించుకోవాలి

ఎల్ అండ్ టి కార్యాలయం ఎదుగ ధర్నా చేస్తున్న ఉద్యోగ, కార్మికులు

సైఫాబాద్, జనవరి 17 ప్రభాతవార్త: ఎల్ అండ్ టి ఛైర్మన్ సుబ్రహ్మణ్యం కార్మికులనుద్దేశించి వారానికి 90 రోజులు పనిచేయాలని చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని, కార్మిక వర్గానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎల్ అండ్ టి కార్యాలయం ఆనేక మంది ఉద్యోగ, కార్మికులు ధర్నా చేపట్టారు. సిఐటియు, ఐద్యా గ్రేటర్ హైదరాబాద్ సిటి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో సిఐటియు నగర కార్యదర్శి ఎం.వెంకటేష్, ఐద్యా కార్యదర్శి కె.నాగలక్ష్మి తదితరులు మాట్లాడుతూ సుబ్రహ్మణ్యం వారానికి 90 రోజులు కార్మికులు పనిచేయాలని చెప్పడం దారుణమన్నారు. ఇటీవల ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి, గౌతమ్‌అదానీలు కూడాల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అన్యాయమన్నారు. ఇప్పటికే 8 గంటల పనివిధానం వల్ల 2022లో క్రైమ్ రిపోర్ట్స్ ప్రకారం దేశవ్యాప్తంగా కార్మికులు, ఉద్యోగుల పనివత్తిడీతో 11,486 మంది ఆత్మహత్య చేసుకున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సుబ్రహ్మణ్యం వ్యాఖ్యల ప్రకారం చూసుకుంటే కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చడమేనని, ఈ వ్యాఖ్యలపై కేంద్ర ప్రభుత్వంతోపాటు బిజెపి, ఇతర పార్టీలు తక్షణమే స్పందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమారస్వామి, ఎ.పద్మ, వై.వరలక్ష్మి, అజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డిప్యూటీ మేయర్

ఐఎన్‌టియూసీ నూతన సంవత్సర కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ మేయర్

తార్నాక, జనవరి 17 ప్రభాతవార్త :

తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టీయూసీ) ఆద్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల హక్కులను పరిరక్షించడం వారి శ్రేయస్సు కోసం కార్యాచరణను తీసుకోవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. కార్మికుల సేవలను ప్రశంసిస్తూ వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి టీటీయూసీ వంటి సంఘాలు చేసిన కృషిని అభినందించారు.ఈ కార్యక్రమంలో టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు శోభన్ రెడ్డి మాట్లాడుతూ, కార్మిక సంఘాల సమీకరణ ద్వారానే వారి సమస్యలను పరిష్కరించగలమని అభిప్రాయపడ్డారు. తదుపరి కార్యాచరణ పథకాలు, కార్మికుల హక్కుల కోసం చేపట్టబోయే కార్యక్రమాల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ శివకుమార్ గారు, వి సత్యనారాయణ, గివిబివీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, జయేందర్, గొల్లపల్లి అనిల్, కే శ్రీనివాస్, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, సంఘ సభ్యులు మరియు స్థానిక నేతలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కార్వాన్ కాంగ్రెస్ నేతల అరెస్ట్

టప్పచ్చ బుత్ర పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ నేతలు.

మెహిదీపట్నం, జనవరి 17, ప్రభాతవార్త : కార్వాన్ నియోజకవర్గ కాంగ్రెస్ నేతలను పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి లంగర్ హౌస్, టప్పచ్చ బుత్ర పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ లో కార్వాన్ కాంగ్రెస్ నేతలకు అవకాశం దక్కకపోవడంతో గుర్రుగా ఉన్న నేతలు మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని అడ్డుకుంటామని హెచ్చరించిన నేపథ్యంలో కార్వాన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసునూరి శ్రీనివాస్, పరంధాములు, నియోజకవర్గ బిబ్లాక్ అధ్యక్షులు చంటిబాబు, గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు బిజ్జ దుర్గాప్రసాద్, ఖైరతాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ, కార్వాన్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు మామిడి మాధవి, జియాగూడ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి వినోద్ చోగ్ లే ల ను పోలీ సులు ముందస్తుగానే అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతి యుతంగా తాము నిరసన వ్యక్తం చేస్తుంటే పోలీసులు ముందస్తుగానే అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్వాన్ నియోజకవర్గంలో గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండాను మో స్తుంటే తమకు నామినేటెడ్ పదవులు కూడా ఇవ్వడం లేదని వాపోయారు. తమ ఆవేదనను తెలియజేయడానికి నిరసన తెలపడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఎలాంటి అవకాశాలున్నా కార్వాన్ నియోజకవర్గంలోని సీనియర్ నాయకులకు అవకాశం కల్పిస్తేనే పార్టీ బలోపేతం అవడంతో పాటు కార్యకర్తలకు న్యాయం జరుగుతుందన్నారు.

టిటిడి శ్రీవారి దేవాలయంలో కుంకుమ పూజ

కుంకుమపూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

సైఫాబాద్, జనవరి 17 ప్రభాతవార్త: తిరుమల తిరుపతి దేవస్థానములు (టిటిడి), హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో పెద్ద ఎత్తున మహాలక్ష్మి అమ్మవారికి కుంకుమపూజ కార్యక్రమం జరిగింది. ప్రతి నెల మూడోవ శుక్రవారం అమ్మవారికి కుంకుమపూజ నిర్వహించడం అనవాయితీగా జరుగుతున్నది. ఇందులో భాగంగా నేడు జరిగిన కుంకుమపూజ కార్యక్రమంలో వందలాది మంది మహిళలు పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పరిషత్ సిబ్బంది భక్తులకు ఉచితంగా పూజా సామాగ్రిని పంపిణి చేశారు. అనంతరం వారు దేవాలయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతోపాటు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో పరిషత్ టిటిడి ఎఇఒ విజయలక్ష్మి, ప్రతినిధి హరినాథ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

నిజాంపేట్, జనవరి 17, ప్రభాతవార్త

నేడు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు 11కేవీ నిజాంపేట్ ఫీడర్, 11కేవీ శ్రీనివాస కాలనీ, 11కేవీ జర్నలిస్ట్ కాలనీ, 11కేవీ భవ్యాస్ ఫీడర్‌లలోని నయారా పెట్రోల్ పంప్ ఏరియా, ఈశ్వర్ విల్లాస్, భవ్యాస్ ఆనందన్, బాలాజీ వెస్ట్ కౌంటీ, కెఎఫ్‌సి బిల్డింగ్, శ్రీనివాస హౌసింగ్ సొసైటీ, సాకలి బస్తీ, బాలాజీ కాలనీ, పోలంపల్లి విల్లాస్, సీఎంఆర్ షాపింగ్ మాల్, రాశి విల్లాస్, ఇందిరమ్మ కాలనీ ఫేజ్ 3, శివాలయం ప్రాంతం. కెటిఆర్ కాలనీ పాక్షికం, బాలాజీ మెడోస్, అఖిల అబార్డ్ విల్లాస్, శ్రీనివాస సొసైటీ, బండారి లేఅవుట్ రోడ్డు నెం.4సి నుండి 9సి, గ్రామపంచాయతీ రోడ్డు, రెడ్డీస్ అవెన్యూ, ఆదిత్య లాంగ్స్ ప్రాంతాలలో విద్యుత్ ఉండదని నిజాంపేట్ ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

సికింద్రాబాద్, జనవరి 17 ప్రభాతవార్తః గాంధీ ఆస్పత్రి వెయిటింగ్ హాల్‌వద్ద మృతిచెంది ఉన్న గుర్తు తెలి యని వృద్ధురాలి మృతదేహాన్ని చిలకల గూడ పోలీసులు స్వాధీనం చేసుకొని మార్చురికి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 65సంవత్సరాల గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహాన్ని గురువారం రాత్రి గాంధీ ఆస్పత్రి సిబ్బంది గుర్తిచారు. చిలకల గూడ పోలీసులకు సమాచారం అందిం చారు. మృతురాలు లేత ఆకుపచ్చరం గు నైటీ ధరించి ఉంది. సంబంధికులు ఎవరైనా ఉంటే చిలకలగూడ పోలీసులను సంప్రదించాలని కోరారు.

DEBTS RECOVERY TRIBUNAL, HYDERABAD (DRT-2)
1st FLOOR, TRIVENI COMPLEX:: ABIDS::
AT HYDERABAD-500001
CASE NO. O.A/554/2024

Summons under Sub Section (4) of Section 19 of The Act (RDDBFI Act) read with Sub Rule (2A) of Rule 5 of Debt Recovery Tribunal (Procedure) Rules 1993.
Bank of India, Sanjeevareddy Nagar Branch
Vs
M/s. Power Line Systems and Another
To,
M/s. Power Line Systems represented by its Proprietor Sri. K. Murali Krishna Mohan Rao, # Shed No.7A, Type-II, Pragathinagar, Industrial Estate, Kukatpally, Hyderabad-500 072.
(Defendant No.1)

SUMMONS/SUBSTITUTED SERVICE BY WAY OF PAPER PUBLICATION

Whereas OA/554/2024 was listed before Hon'ble Registrar on 15-01-2025. And Whereas this Hon'ble Tribunal is pleased to issue summons of the said application under Section 19 (4) of the Act, OA filed against you for the recovery of debts of Rs.29,20,023-79 Ps. In accordance with sub Section (4) of Section 19 of the Act, You the defendants are directed as under: To show cause with in the 30 days of the service of summons as to why relief prayed for should not be granted:
(i) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under Sr. No.3A of the original application.
(ii) You are restrained from dealing with or disposing of secure assets or such other assets and properties disclose under Sr. No.3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.
(iii) You shall not transfer by way of sale, lease or otherwise except in the ordinary course of your business any of the assets over which security interest is created and /or other assets and properties specified or disclosed under Serial No.3A of the original application without the prior approval of the Tribunal.
(iv) You shal be liable to account for the sale proceeds realized by sale of secure assts or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar on 26.02.2025 at 10.30 Am failing which the application shall be heard and decided in your absence.
Given under my hand and the seal of this Tribunal on this day of January, 2025.
Sd/- Signature of the Officer Authorised to issue summons, Debts Recovery Tribunal-2, Hyderabad.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II AT TRIVENI COMPLEX: ABIDS: HYDERABAD
S.A. No. 28 OF 2024

1. **DIGITAL FACTORY,** Survey No. 147, Beside Kadevi Industries, H.No.16, Annamaiah Colony, Nagaram, Keesara Mandal, Medchal-Malkajgiri District-501301.
2. **NANNAPANENI ANKINEEDU CHOUDARY,** S/o. Prasad Rao, Aged 43 Years, Occ.: Business, R/o. H.No. 16, Annamaiah Colony, Nagaram, Keesara, Medchal-Malkajgiri District. -501301.
3. **SMT. NANNAPANENI KAVYA,** W/o. Nannapaneni Ankineedu Choudary, Aged Major, Occ.: Business, R/o. H.No. 16, Annamaiah Colony, Nagaram, Keesara, Medchal – Malkajgiri District-501301.

Please take notice that the above S.A. is posted for hearing on 11-03-2025 Before the Hon'ble Debts Recovery Tribunal-II. Therefore, above Respondents named are put on

ఏఎంఎస్ టెండర్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి : పోల్కం శ్రీనివాస్

దానం నాగేందర్ కు సమస్యల గురించి వివరిస్తున్న పోల్కం శ్రీనివాస్ తదితరులు

మలక్ పేట ,జనవరి 17, ప్రభాతవార్త:
ఏఎంఎస్ టెండర్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని కాంగ్రెస్ ఓబీసీ సెల్ సీనియర్ జనరల్ సెక్రెటరీ పోల్కం శ్రీనివాస్ పేర్కొన్నారు. నగరంలోని గాంధీభవన్ లో మాజీ మంత్రి ఎమ్మెల్యే దానం నాగేందర్ కలిసి జలమండలిలో 800 మంది కాంట్రాక్టర్లకు రోజువారి పనిలేకుండా గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఏఎంఎస్ టెండర్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, ఈ విధానంతో ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి తెలుగుదేశం, కాంగ్రెస్ ప్రభుత్వంలో కొనసాగిన పాత విధానాన్ని అమలు తెచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పందించి పాత విధానాన్ని అమలు చేసే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారని పోల్కం శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మూసారాంబాగ్ డివిజన్ బిజెపి అధ్యక్షుడిగా కొప్పుల దినేష్

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని సన్మానిస్తున్న ముసారంబాగ్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు కొప్పుల దినేష్

మలక్ పేట,జనవరి 17, ప్రభాతవార్త:
మూసారాంబాగ్ డివిజన్ బిజెపి అధ్యక్షుడిగా రెండవసారి కొప్పుల దినేష్ నియమితులయ్యారు. ముసారాంబాగ్ డివిజన్ బిజెపి అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన కొప్పుల దినేష్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చలను అందజేసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీని మరింత పటిష్ట పరచడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. నాయకులు, కార్యకర్తలకు కలుపుకుంటూ బిజెపి పార్టీ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారిని చైతన్య పరుస్తున్నామని తెలిపారు. డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. తనను రెండవసారి డివిజన్ అధ్యక్షుడిగా నియమించినందుకు బిజెపి పార్టీ అగ్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నెరవేరుస్తానని పేర్కొన్నారు.

సరస్వతినగర్‌లో చిల్డ్రన్స్ పార్కు ప్రారంభం

చిల్డ్రన్స్ పార్కును ప్రారంభిస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి

సైదాబాద్, జనవరి 17 ప్రభాతవార్త: ఐఎస్ సదన్ డివిజన్ సరస్వతినగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్కును కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం పార్కులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్వేత మాట్లాడుతూ డివిజన్‌లోని పార్కులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. చిల్డ్రన్స్ పార్కును చిన్నారులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ హెచ్ఏ సుష్మ, ఇంజనీరింగ్ ఎఇ సుష్మ, కాలనీవాసులు అమర్నాథ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చెన్నారెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి : కార్పొరేటర్

కమ్యూనిటిహాల్ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

సైదాబాద్, జనవరి 17 ప్రభాతవార్త: సైదాబాద్ డివిజన్‌లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. రెవిన్యూబోర్డు కాలనీలో కమ్యూనిటిహాల్ స్లాబ్ పనులను ప్రారంభించిన అనంతరం కార్పొరేటర్ కొత్తకాపు అరుణ మాట్లాడుతూ నూతన కమ్యూనిటిహాల్ త్వరలోనే కాలనీవాసులకు అందుబాటులోకి రానుందన్నారు. కాలనీలోని ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సత్యనారాయణ, శ్రీనివాస్, రాంప్రసాద్, పాండు, డిఎస్.శాస్త్రి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన : సిఐ

ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సిఐ లక్ష్మి మాధవి తదితరులు

ఉప్పల్, జనవరి 17 ప్రభాతవార్త :
రోడ్డు ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మి మాధవి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉప్పల్ ట్రాఫిక్ పిఎస్ పరిధిలోని ఉప్పల్, నాచారం, మల్లాపూర్ తదితర ప్రాంతాల్లో వాహనదారులకు అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ప్రజలకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలపై ప్రయాణిస్తే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా వాహనదారులకు సీటు బెల్ట్ ధరించడం, హెల్మెట్ ధరించడం, నిబంధనలు పాటించడంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. క్యాబ్ డ్రైవర్లు సీటు బెల్ట్ ధరించాలని, వాహనదారులు నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ నరేష్, ఎఎస్ఐ మాధవరావు, పలువురు కానిస్టేబుల్స్, రాంకీ ఉద్యోగులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదకరంగా బిటి రోడ్లు

-ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు. ప్రజాప్రతినిధులు

తుర్కయంజాల్ జనవరి 17, ప్రభాతవార్త:
ఎగువ, దిగువగా ఇరుకుగా మారి ప్రమాదాలకు కారణమ వుతున్న రోడ్డు బైకుకు సైడు దిగాలంటే భయపడిపోతున్న ప్రయాణికులు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ పరిధిలో గల లక్ష్మీ నగర్ కాలనీ, సుందరయ్య నగర్ కాలనీ, ఇంద్రమ్మ కాలనీ కి నాగార్జున సాగర్ రోడ్డు పక్కన ఉన్న బిటి రోడ్డు ధ్వంసమై ప్రమాదంగా మారింది. ఈ రోడ్డు మీద గా మూడు కాలనీలకు చెందిన పాఠశాల సంబంధించిన బస్సులు, ఆటోలు, బైకులు, లారీలు, ఇలా ప్రతిరోజు ఎన్నో వస్తుంటాయి పోతుంటాయి. ఈ మార్గంలో ఎన్నో సార్లు వాహనాలు అదుపుతప్పి ప్రమాదానికి గురి అయ్యాయి.స్థానికులు వాహనదారులు ఎన్నో సార్లు స్థానిక ప్రజా ప్రతినిధులకు మున్సిపాలిటీ కార్యాలయం లో ఫిర్యాదు చేసిన పేపర్లో ఎన్నిసార్లు ఇచ్చిన పట్టించుకున్న పాపాన పో లేదని ఆ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవి ధంగా అక్కడ ఉన్న కట్ట లోతులో పడిపోతే ప్రాణాలే పోవు నని అక్కడ ఉన్న కాలనీవాసులు భయపడిపోతున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ... ప్రాణాలు పోతే గాని అధికారుల్లో ప్రభుత్వ యంత్రాంగం స్పందించేలా లేదని వపోయారు ఇంకా ఎన్నో ప్రమాదాలు జరిగేవరకు అధికారులు వేచి చూస్తారు. అని మండిపడ్డారు. అక్కడ రోడ్డు వెడల్పు ఉండకుండా ఎగువ, దిగువ ఉండి రోడ్డు అంతా పగిలిపోయింది కనుక రోడ్డు వెడల్పు లేక కాలనీకి వెళు తుండగా ప్రమాదానికి గురైందని అయినా అధికారులు స్పందించడం లేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. లేని యెడల వివిధ కాలనీవాసులు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని వారు అన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఆర్టిఓ కిష్టయ్య

ట్రాఫిక్ నిబంధనల గురించి వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఆర్టీఓ లెక్కల కిష్టయ్య తదితరులు

మలక్ పేట ,జనవరి 17, ప్రభాతవార్త:
వాహనదారులు ట్రాఫిక్ నియమ, నిబంధనలను తప్పని సరిగా పాటించాలని మలక్ పేట రవాణా కార్యాలయం ఆర్టిఓ లెక్కల కిష్టయ్య పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాలను పురస్కరించుకొని ఆర్టీఓ లెక్కల కిష్టయ్య ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది, మలపేట్ ట్రాఫిక్ విభాగం సమన్వయంతో వాహనదారులకు గులాబీ పూలు అందజేసి ర్యాలీ నిర్వహించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు నడిపేవారు సిట్ బెల్టును ధరించాలని, సీట్ బెల్టు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. సెల్ ఫోన్లు మాట్లా డుతూ వాహనాలు నడపడం వల్ల వచ్చే ప్రమాదాల గురించి తెలియజేశారు. మద్యం సేవించి వాహనాలను నడపవద్దని, మద్యం సేవించి వాహనాలు నడిపితే వచ్చే ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని సూచించారు. వాహనదారులు రోడ్డు నియమ, నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ప్రతి వాహనం ఫిట్ నెస్ గా ఉండాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐలు రమేష్ బాబు, రాధిక, నరేంద్ర పాల్, బలరాం, ఏఎంవిఐలు మధుసూదన్ రెడ్డి, జాన్, అప్పక్ అహ్మద్, ఏ.ఓలు అంజుం, ప్రవీణ్, మధు కర్, సిబ్బంది పాల్గొన్నారు.

జనాభా అవసరాలకు అనుగుణంగా సదుపాయాలను కల్పిస్తున్నాం : మల్‌రెడ్డి రంగారెడ్డి

-కౌన్సిల్ సమావేశంలో సమస్యలపై చర్చ.... అభివృద్ధి పనులకు రూ.30 కోట్లు మంజూరు

కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

హయత్‌నగర్, జనవరి 17 ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కౌన్సిల్ సాధారణ సమావేశం శుక్రవారం ఛైర్‌పర్సన్ పండుగుల జయశ్రీరాజు అధ్యక్షతన లక్ష్మారెడ్డిపాలెంలోని ఎస్ఎన్ఆర్‌కళ ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. సమావేశంలో తాగునీరు, డ్రైనేజీ, సీసీరోడ్లు, వీధిదీపాల వంటి అంశాలపై సభ్యులు చర్చించారు. అభివృద్ధి పనుల కోసం ఒక్కో వార్డుకు 50 లక్షల చొప్పున కేటాయించారు. తటి అన్నారం గ్రామంలో 16 కాలనీలకు సంబంధించి మురుగునీటి సమస్య పరిష్కారానికి 10 కోట్ల రూపాయలను మంజూరుచేశారు. పెద్దఅంబర్‌పేటలో గతంలో మంజూరైన ట్రంక్‌లైన్‌ను మరో రెండు కిలోమీటర్ల మేర పొడిగించేందుకు 6 కోట్ల రూపాయలను కేటాయించారు. పెద్దఅంబర్‌పేటలో విలీనమైన నాలుగు గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టడానికి ఒక్కో గ్రామానికి 25 లక్షల రూపాయల చొప్పున కోటి రూపాయలను కేటాయిస్తూ ఏకగ్రీవంగా ఆమోదించారు. సాధ్యమయినంత వేగంగా అభివృద్ధి పనులను పూర్తిచేయాలని అధికారులకు సభ్యులు సూచించారు.

ఎన్నికల హామీలను అమలుచేస్తున్నాం

సమావేశం అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత టీఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీల నుంచి వచ్చే ఆదాయాన్ని తమ ఖాతాలో వేసుకుని మున్సిపాలిటీల అభివృద్ధిని విస్మరించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రితో మాట్లాడి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని నాలుగు మున్సిపాలిటీలకు 114 కోట్ల రూపాయలను మంజూరు చేయించినట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులను కడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలలో ఎలాంటి అవకతవకలు లేకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు వాటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జీహెచ్ఎంసీలో మున్సిపాలిటీల విలీనంపై ఆయన మాట్లాడుతూ... ఈఒక్కసారి మున్సిపాలిటీలను యదావిధిగా కొనసాగించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో అవినీతి, అక్రమాలకు తావులేకుండా పాలన సాగించాలని అలాంటి వాటిని తనదృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో వైస్‌ఛైర్‌పర్సన్ చామసంపూర్ణావిజయశేఖర్‌రెడ్డి, కమిషనర్ రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలపై డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన

రోడ్డు నిబంధనలపై విద్యార్థులు అవగాహన కల్పిస్తున్న రవాణాశాఖ అధికారి కె.రవీందర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, జనవరి 17 ప్రభాతవార్త :
ఉప్పల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉప్పల్ డిగ్రీ కళాశాల, ఎన్ఎస్ఎస్, ఎస్‌వైకెఎస్ మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో వాలంటీర్లు, విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా.కె.విజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఆర్‌టిఒ కె.రవీందర్‌రెడ్డి, జిల్లా యువజనశాఖ అదికారి ఐజయ్య, ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మి మాధవి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. రాచకొండ ట్రాఫిక్ ట్రైనింగ్ సంస్థ ఎఎస్ఐ సోమనాద్ పిపిటిలు వీడియో ద్వారా శిక్షణ నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ పిఒ జె.విశ్వనాద్ కుమార్ సమన్వయం చేశారు. ఈ సందర్భంగా ఆర్‌టిఒ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ వేగం కన్నా ప్రాణాలు ముఖ్యమని, మద్యం సేవించి వాహనాలు నడిపించవద్దని కోరారు. ట్రాఫిక్ సిఐ లక్ష్మి మాధవి మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనాలు నడిపించవద్దని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. శిక్షణ పొందిన వాలంటీర్లను వివిధ జంక్షన్ల వద్ద విధులలో వాడుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.రవిప్రసాద్, డా.సి.హెచ్. సత్యనారాయణ, డా.ఎన్.రాజశ్రీ, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ కార్పొరేషన్ డివిజన్లలో సిసి రోడ్ల నిర్మాణాలకు శ్రీకారం

డివిజన్లలో సిసి రోడ్ల నిర్మాణాలను ప్రారంభించిన మేయర్ పారిజాత, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్

సరూర్‌నగర్, జనవరి 17 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ పరిధికి సంబంధించిన 15, 16, 24, 26 డివిజన్లలో ఏర్పాటు చేయనున్న సిసి రోడ్లకు సంబంధించిన నిర్మాణపు పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా 15వ డివిజన్‌లోని సిపిఎన్ఆర్ గ్రీన్‌సిటీ కాలనీ, సీతాహోమ్స్ కాలనీలలో, 16వ డివిజన్‌లోని బాలాపూర్ పాత గ్రామంలో, 24వ డివిజన్‌లోని జయశంకర్ కాలనీ, 26వ డివిజన్‌లోని అల్మాస్‌గూడ శ్రీశ్రీహోమ్స్ కాలనీల్లో సిసి రోడ్ల నిర్మాణపు పనులను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి డిప్యూటీ మేయర్, స్థానిక కార్పొరేటర్ ఇబ్రాం శేఖర్, ఇతర డివిజన్ల స్థానిక కార్పొరేటర్లు ఎర్ర మహేశ్వరి జైహింద్‌కుమార్, ఏనుగు రాంరెడ్డి, రామిడి కవితా రాంరెడ్డి, కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్‌రెడ్డి, నాయకులు నవారు మల్లారెడ్డి, ఏనుగు తిరుమల్‌రెడ్డి, టేకుల శశిధర్‌రెడ్డి, ఇక్కె శ్రీనివాస్ కురుమ, దిండు శ్రీనివాస్‌గౌడ్‌లతో పాటు మధుసూదన్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

సహకార ప్రయత్నాలపై అంతర్జాతీయ వర్క్ షాప్

అత్తాపూర్ జనవరి17,ప్రభాతవార్త :
పశు వైద్య కళాశాల రాజేంద్రనగర్ లో ఆస్ట్రేలియన్ ఆలూమ్ని గ్రాంట్ స్కీం ప్రాజెక్టులో భాగంగా ఇన్నోవేషన్ అగ్రి ఫుడ్ బిజినెస్ ఇనిషియేటివ్ల అభివృద్ధిలో ఆస్ట్రేలియా మరియు భారతదేశ సహకార ప్రయత్నాలపై అంతర్జాతీయ వర్క్ షాప్‌ను లైవ్ స్టాక్ ప్రొడక్ట్స్ టెక్నాలజీ విభాగం వారు నిర్వహించారు. వెస్ట్రన్స్ సిడ్నీ యూనివర్సిటీ ప్రొఫెసర్ డా.అబ్దుల్ కలాం సాంసంగ్ హుడా అధ్యక్షతన, డా. కొండల్ రెడ్డి, టీం లీడర్ మరియు మాజీ రిజిస్ట్రార్, డా. ఎం. శశికుమార్ సహ టీం లీడర్ మరియు విశ్వవిద్యాలయ విభాగాధిపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాబార్డ్, దొడ్ల డైరీ, ఎపిఈడిఎ,ఎన్‌జిఓ నుండి విచ్చేసిన వక్తలు పాలు మరియు పాల పదార్థాల ఉత్పత్తిలో ఎదురయ్యే ఇబ్బందులు, విలువ ఆధారిత పాల ఉత్పత్తుల మార్కెటింగ్ మరియు గ్రామీణ ప్రాంతాల ఆర్థిక స్వావలంబనలో పాల ఉత్పత్తుల వ్యాపారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. శరత్ చంద్ర , డీన్ ఆఫ్ ఫ్యాకల్టీస్ డా. ఉదయ్ కుమార్ , పరిశోధనా సంచాలకులు డా. హరికృష్ణ ,డా.విస్తరణ సంచాలకులు డా. కిషన్ కుమార్ ,పశు వైద్య కళాశాల అసోసియేట్ డీన్ డా.మాధురి , అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

సప్తగిరి కాలనీలో డ్రైనేజ్ వ్యవస్థ పరిశీలన

కాలనీవాసులతో మాట్లాడుతున్న సాయిగౌడ్

నేరేడ్‌మెట్, జనవరి 17 ప్రభాతవార్త : నేరేడ్ మెట్ డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహాయ సహకారాలతో పరిష్కరించే దిశగా తన వంతు కృషి చేస్తున్నానని బి ఆర్ ఎస్ నాయకులు జె కే సాయిగౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని సప్తగిరి కాలనీలో మురుగునీటి కాలువ వ్యవస్థను స్థానిక వాటర్ వర్క్స్ అధికారులతో పరిశీలించడం జరిగిందని జె కే సాయి గౌడ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ ఇంచార్జీ పరమేశ్వరెడ్డితో కురుమ సంఘం నేతల బేటి

కాంగ్రెస్ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డితో బేటి అయిన మల్లాపూర్ కురుమ సంఘం నేతలు

ఉప్పల్, జనవరి 17 ప్రభాతవార్త : ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డితో శుక్రవారం మల్లాపూర్ డివిజన్‌కు చెందిన పలువురు కురుమ సంఘం నేతలు బేటి అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కురుమలు అర్థికంగా, సామాజికంగా రాణించాలని, కురుమలకు ప్రభుత్వం తగు చేయూత అందిస్తుందన్నారు. కురుమలకు అన్ని రంగాల్లో సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కురుమ సంఘం నేతలు బెల్లం గట్టయ్య, బక్కయ్య, పర్వతాలు, శ్రీనివాస్, బర్మ చంద్రశేఖర్,వీరేష్, వీరస్వామి, శ్రీశైలం, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

శిల్పారామం ఒపెన్ జిమ్ పరికరాలు రిపేరు చేయాలని ధర్నా

ఉప్పల్ భగాయత్ శిల్పారామంలో ఒపెన్ జిమ్ పరికరాలు రిపేరు చేయాలని ఆందోళన నిర్వహిస్తున్న వాకర్స్ ప్రతినిధులు

ఉప్పల్, జనవరి 17 ప్రభాతవార్త : ఉప్పల్ భగాయత్ పరిధిలోని శిల్పారామం వద్ద ఒపెన్ జిమ్ పరికరాలు రిపేరు చేయాలని కోరుతూ పలువురు వాకర్స్ ప్రతినిధులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వాకర్స్ ప్రతినిధులు ఎర్రం శ్రీనివాస్, భీష్మాచారి మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం కాపాడుకునేందుకు ఒపెన్ జిమ్ ఏర్పాటు చేశారని, వీటి పర్యవేక్షణ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. భగాయత్‌లో ఏర్పాటు చేసిన ఒపెన్ జిమ్‌లో చాలా పరికరాలు పాడైపోయాయని, దీనిపై ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. దీనిపై అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వాకర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉప్పల్, జనవరి 17 ప్రభాతవార్త : ఉప్పల్ సబ్ స్టేషన్ పరిధిలో కల్యాణపురి పీడర్ పరిధిలో శనివారం విద్యుత్ మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఎఇ ఎం.నిఖిల్ తెలిపారు. ఉప్పల్ జాహిద్‌నగర్, బ్యాంక్ కాలనీ, ఇందిరానగర్, అంబేడ్కర్‌నగర్, సీతారామకాలనీ, ఈస్ట్, నార్త్ కల్యాణపురి, బాలాజీ ఎన్‌క్లేవ్, రాఘవేంద్రకాలనీ, టీచర్స్‌కాలనీ, అజ్మత్‌నగర్, విసాతత్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఉదయం పదిన్నర నుంచి మద్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించాలని కోరారు.

సైదాబాద్‌లో ఆర్.ఆర్.ఆర్ సెంటర్ ప్రారంభం

సైదాబాద్, జనవరి 17 ప్రభాతవార్త: జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో సైదాబాద్ డివిజన్ ఎస్‌బిహెచ్ ఎ కాలనీలోని మాధవనిలయం పార్కులో ఏర్పాటు చేసిన ఆర్.ఆర్.ఆర్ సెంటర్‌ను కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మనకు పనికిరానివి అనుకున్న వస్తువులు మరొకరికి ఎంతో అవసరమైనవిగా ఉండవచ్చని, దాని కోసమే ఆర్.ఆర్.ఆర్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాలనీవాసులు తమకు పనికి రావు అనుకున్న వాటిని ఈ సెంటర్‌లో ఇస్తే వాటిని అవసరమైన వారికి అందజేయడం జరుగుందన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డిసి శంకర్‌సింగ్ రాథోడ్, ఏఎంహెచ్ఓ రుద్ర శ్రీనివాస్, ఎస్ఎస్ గోవిందరెడ్డి పాల్గొన్నారు.

నాచారం డివిజన్‌లో రేషన్ కార్డు దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రారంభం

రేషన్ కార్డుల ప్రక్రియను పరిశీలిస్తున్న కార్పొరేటర్

నాచారం, జనవరి 17 ప్రభాతవార్త :
నాచారంలో జరుగుతున్న రేషన్ కార్డు దరఖాస్తుదారుల వెరిఫికేషన్ కార్యక్రమాన్ని సరస్వతి నగర్ కాలనీలో కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ శుక్రవారం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాచారం డివిజన్లో దరఖాస్తు చేసుకున్న సుమారు 689 మంది దరఖాస్తుదారుల ఇంటి వద్దకే వచ్చి అధికారులు వెరిఫికేషన్ చేస్తారని తెలియజేశారు. ఇందుకోసం ముగ్గురు అధికారులను ఏర్పాటు చేసినట్లుగా తెలియజేశారు ఎవరు కూడా వెరిఫికేషన్ కోసం గాని డబ్బులు అడిగినా లేదా ఎవరైనా డిమాండ్ చేసిన తమకు కు ఫిర్యాదు చేయాలని ఎవ్వరు కూడా డబ్బులు ఇవ్వవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాక్ ఇంజనీర్ సంతోష్, బారాస రాష్ట్ర నాయకులు సాయి జన్ శేకర్ తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో రేషన్‌కార్డు దరఖాస్తుదారుల వెరిఫికేషన్

రేషన్‌కార్డు దరఖాస్తుదారుల వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న మేయర్ పారిజాత

సరూర్‌నగర్, జనవరి 17 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో జరుగుతున్న రేషన్‌కార్డుల దరఖాస్తుదారుల పరిశీలన ప్రక్రియను శుక్రవారం స్థానిక మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పర్యవేక్షించారు. ఈ